వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



# టెన్షన్.. టెన్షన్

## నేడే మున్సిపల్ ఫలితాలు...

కొద్ది గంటల్లో ఫలితాలు వెల్లడి... తేలనున్న నేతల భవితవ్యం..

చేజారకుండా జాగ్రత్తలు.. తగ్గేదే లే అంటున్న రాజకీయ నాయకులు..

ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు.... రెండు రౌండ్లల్లో వెల్లడి కానున్న ఫలితాలు...

వివరాలు లోపలి పేజీల్లో..

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కొన్ని గంటల్లో వెలువడనున్నాయి. రాజకీయ నాయకుల భవితవ్యం కొద్ది గంటల్లో తేలనుంది. పోలింగ్ పూర్తయిన క్షణం నుండి రాజకీయ నాయకులు లెక్కలు వేసుకోవడంలో నిమగ్నమయ్యారు. కూడికలు తీసివేతలలో బిజీబిజీగా గడిపారు. మరోవైపు గెలిచిన అభ్యర్థులు చేజారి పోకుండా నేతలు జాగ్రత్త పడుతున్నారు. మ్యాజిక్ ఫిగర్ కు అటు ఇటుగా ఉంటే తమ పార్టీ నుంచి గెలిచిన అభ్యర్థులు ఎటువంటి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. దీనివలన అక్కడక్కడ క్యాంపులు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు చేశారు. పోటీలో నిలిచిన అభ్యర్థులందరినీ ఒకచోట భద్రపరిచే విధంగా నేతలు ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ సజావుగా పూర్తిచేసేలా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.



2 లో..



# ఇందిరా మహిళా శక్తి ఘన విజయం

**మంత్రి సీతక్క**

**మహిళా సంఘాలకు మేడారం జాతర జాక్‌పాట్**

**రూ.6 కోట్లు పెట్టుబడి**

**రూ.3 కోట్లు లాభం**

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

సమ్మక్క సారలమ్మ మహా జాతర మహిళా సంఘాలకు భారీ ఆదాయాన్ని అందించింది. ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహించిన స్టాళ్లు కోట్లలో వసూళ్లు సాధించాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ యూనిట్లు విజయవంతమయ్యాయి. జిల్లాలోని పది



**ఉమ్మడి జిల్లాలో సమ్మె విజయవంతం**

వివరాలు లోపలి పేజీల్లో..

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యమై సార్వత్రిక కు పిలుపులో బాగంగా ఉమ్మడి జిల్లాలో సమ్మె విజయవంతం అయ్యింది..ఈ సందర్భంగా కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి ప్లాన్ ప్రకారంగా బ్రిటిస్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ సంపన్నులకు ఊడిగం చేసే నాల్గు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలుగా చేస్తున్నాడని అన్నారు... భారత రాజ్యాంగంలో కార్మిక శాఖ ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ కేంద్రం ఏకీకృత విధానం పేరుతో కేంద్రం కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తుందని అన్నారు..

## ఇందిరా మహిళా శక్తి ఘన విజయం

### మొదటి పేజీ తరువాయి..

మండలాలను కవర్ చేస్తూ మొత్తం 565 ఆదాయ యూనిట్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం, బ్యాంకుల రుణ సదుపాయాలతో మహిళలు కూల్‌డ్రింక్ సెంటర్లు, చికెన్ స్టాల్స్, ఇప్పపువ్వు లడ్డూ, బ్యాంబూ చికెన్, క్యాంటీన్లు, స్నాక్స్ తదితర దుకాణాలు నిర్వహించారు. మంత్రి సీతక్క స్వయంగా యూనిట్లను ప్రారంభించి విస్తృత ప్రచారం కల్పించారు. ఈ వ్యాపారాల కోసం సుమారు రూ.6 కోట్ల పెట్టుబడి సమకూరగా, జాతర కాలంలో మొత్తం రూ.9.12 కోట్ల టర్నోవర్ నమోదైంది. ఖర్చులు పోగా రూ.3 కోట్లకుపైగా లాభం వచ్చినట్లు అధికారులు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఘన విజయానికి ఇది నిదర్శనమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతు, మహిళల పట్టుదల, శ్రమ ఫలితంగా గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారని ఆమె అభినందించారు. స్వయం సమృద్ధి దిశగా మహిళలు ముందుకు సాగుతున్న ఈ ప్రయాణం దేశానికి ఆదర్శమని మంత్రి ప్రశంసించారు.



## కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ఈనెల 13వ తేదీ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం

### -నేడు అదృష్టం పరీక్షించుకోనున్న అభ్యర్థులు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 11న ఐదు మున్సిపాలిటీల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనుండడంతో మున్సిపాలిటీల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పోటీ చేసిన అభ్యర్థులు నేటి ఫలితాల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అభ్యర్థులు మాత్రం పైకి మేకపోతు గాంభీర్యం కనబర్చుతున్న లోపల మాత్రం ఆందోళనతో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ గెలుపు తమదంటే తమదే అన్నట్లు ప్రచారం ప్రచారం చేసుకుంటున్నారు. నేడు వెలువడే ఫలితాల్లో మహబూబాబాద్ మున్సిపాలిటీలో 36వార్డుల అభ్యర్థులు, మరిపెడ మున్సిపాలిటీలో 15వార్డుల్లో అభ్యర్థులు, తొర్రూరు మున్సిపాలిటీలో 16వార్డుల్లో అభ్యర్థులు, కేసముద్రంలో 16వార్డుల్లో అభ్యర్థుల్లో అభ్యర్థులు, డోర్నకల్ మున్సిపాలిటీలో 15వార్డుల్లో అభ్యర్థుల్లో విజయం ఎవర్ని వరిస్తుందో ఎవరు ఓటమి పాలవుతారో తెలనుంది. మున్సిపాలిటి పరిధిలోని ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## బాధ్యతలు చేపట్టిన కొత్త సిఎండి జ్యోతి బుద్ధ ప్రకాశ్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ సేవల్లో కీలక మార్పులు చేపడుతూ.. 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా గురువారం ఆయన హైదరాబాద్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్, జీఎం లు అందరు కొత్త సీఎండీ కి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఇప్పటివరకు షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్‌మెంట్ శాఖలో కార్యదర్శిగా సేవలందించిన ఆయనను ఆ బాధ్యతల నుంచి బదిలీ చేస్తూ, రాష్ట్రంలోని కీలక ప్రభుత్వ రంగ సంస్థైన సింగరేణి నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. అదే ఉత్తర్వుల్లో, సింగరేణి సీఎండీగా ఫుల్ అడిషనల్ చార్జ్ నిర్వహిస్తున్న డి. కృష్ణ భాస్కర్ ను ఆ అదనపు బాధ్యతల నుంచి విదుదల చేశారు. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ పరిపాలనా రంగంలో విస్తృత అనుభవం కలిగిన అధికారి జిల్లా కలెక్టర్‌గా, ఎన్నికల విభాగంలో ఉన్నత బాధ్యతలు, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల్లో కీలక పదవుల్లో పనిచేశారు. వైద్య విద్యాభ్యాసం కలిగిన అధికారి అయినప్పటికీ, పరిపాలనా సేవల్లో సమర్థుడిగా గుర్తింపు పొందారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



**ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై కౌంటింగ్ నిర్వహణ**

**కౌంటింగ్ కేంద్రంలో మూడు స్థాయిల భద్రతా వలయం ఏర్పాటు**

**స్ట్రాంగ్ రూమ్‌లు అభ్యర్థుల సమక్షంలోనే తెరవనున్నారు**

**పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం**

**కౌంటింగ్ కేంద్రం పరిధిలో సెక్షన్ 163బి అమలు**

**పాల్వంచ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్‌కు సూపర్వైజర్, అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతలో భద్రపరిచామని, కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం, తాగునీరు, పారిశుద్ధం, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లు, అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కేంద్రంలోకి అనుమతిస్తామని చెప్పారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163బి అమలులో ఉంటుందని, ఐదుగురికిపైగా గుమికూడరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డీఎస్పీ సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలి

### ఐటీడీఏ పీవో రాహుల్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జీపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు గురువారం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల చత్తీస్గడ్ రాష్ట్రంకు సరిహద్దునున్న లింగాపురం, రాజ గుంపు జీపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు నెల రోజుల తర్వాత తప్పనిసరిగా ఈ పాఠశాలను సందర్శిస్తానని, ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండకుండా చూసి పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించాలని ఉపాధ్యాయులు ప్రతిరోజు వచ్చేలా చూడాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురావాలని మరల ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని, సంబంధిత ఎస్ఆర్పి క్రమం తప్పకుండా ఉద్దీపకంలోని ప్రతి అంశం ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది తనిఖీ చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉన్న జీపిఎస్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి విటల్ బాబు, ఉపాధ్యాయులు ముత్తమ్మ, చరణ్ కుమార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# లిఫ్ట్ ఇచ్చాడు...చైన్ లాగేసాడు

## -మండలంలో చైన్ స్నాచింగ్ కలకలం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

త్వరగా గమ్యం చేరుకోవాలని అత్యుతలో అపరిచితుడిని లిఫ్ట్ అడిగినందుకు ఏకంగా సదరు వ్యక్తి మహిళపై దాడిచేసి పుస్తెల తాడును ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలో గురువారం నెలకొంది. స్థానికులు బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కందిగడ్డతండా గ్రామానికి చెందిన గుగులోతు సుజాత ఇదే గ్రామంలో అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. కాగా నెక్కొండ నుండి తండాకు వెళ్లే క్రమంలో గూడూరు క్రాస్ రోడ్డు వద్ద వేచి ఉండన్నారు. ఆటోలు రాక కేంద్రానికి త్వరగా వెళ్లాలనే హడావుడిలో సదరు అంగన్‌వాడీ టీచర్ ఓ అపరిచిత వ్యక్తిని లిఫ్ట్ అడిగిందన్నారు. ఇదే మార్గంలో గూడూరు వరకు వెళతానని చెప్పడంతో ఆమె వాహనంపై బయలు దేరిందన్నారు. నెక్కొండ గూడూరు మార్గ మధ్యలో కందిగడ్డతండా రాగానే దిగి ఆమె నడుచుకుంటూ వెళ్లసాగిందన్నారు. ఈ క్రమంలో అప్పటికే మాటు వేసిన వ్యక్తి వాహనాన్ని పక్కన పెట్టి వెనుక నుండి తోసాడన్నారు. దీంతో క్రింద పడగానే మెడపై కాలువేసి బెదిరించి మెడలో ఉన్న పుస్తెలు తాడును లాక్కొని పరారయ్యాడన్నారు. ఈ క్రమంలో రెండు వైపుల మొక్కజొన్న చేను సమీపంలో ఎవరు అందుబాటులో లేక ఆమె మొత్తుకున్నప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. స్థానికులు వచ్చేసరికి నింధితుడు



ఉడాయించాడన్నారు. కాగా నాలుగు తులాలు ఉన్న ఈ గొలుసు విలువ సుమారు 6లక్షల విలువ ఉంటుందన్నారు. జరిగిన ఘనటపై బాధితురాలు స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా పట్టపగలే ఇలా ఓ వ్యక్తి ఈ ఘటనలకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది.

# శివరాత్రికి సిద్ధమైన శివాలయాలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఈనెల 15 తేదీ ఆదివారం జరిగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రం తో పాటు మండలంలోని గుండ్లపహాడ్ మేడపల్లి గ్రామాలలో ఉన్నటువంటి రాజరాజేశ్వర స్వామి దేవాలయాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులు పేర్కొన్నారు. శివరాత్రి పర్వదినం రోజు ఉదయం 5:30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అభిషేకాల తో పాటు నిత్య అర్చనలు జరుగుతాయని అదేవిధంగా ఉదయం 10 గంటలకు మహా రుద్ర హోమం, రాత్రి 8:30 గంటలకు పార్వతీ సమేత శ్రీ రాజరాజేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం. రాత్రి 12 గంటల అనంతరం లింగోద్భవ సమయంలో బిల్వార్చన సుగంధ పుష్పార్చన మహాకండ హారతి పంచామృత తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయా ఆలయాల కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఇంతటి మహాద్భుతమైన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి జాగరణ మహోత్సవాన్ని దిగ్విజయం చేయడంతో పాటు ఆ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని వారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మేడ పెల్లి గుండ్లపాడు గ్రామాల రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్లు కార్యవర్గ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

ఖానాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



డిస్ట్రిక్ లెవెల్ పానెల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎంపీపీఎస్ ఖానాపూర్ పాఠశాలను వరంగల్ జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు ఆదేశాల ప్రకారం విజిటింగ్ టీమ్ మెంబర్స్ అయినటువంటి రఘు, డాక్టర్ బొమ్మెర కుమారస్వామి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో గల వివిధ రిజిస్టర్‌లను ఉపాధ్యాయుల తరగతి గది పరిశీలన బోధనా అభ్యసన సామర్థ్యాలను మధ్యాహ్న భోజన పరిశీలన పాఠశాల పరిసరాలు తరగతి గదులు టాయిలెట్స్ మొదలగు అన్నింటిపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. తగు సలహాలు సూచనలు చేశారు. కిచెన్ గార్డెన్ తప్పక మెయిన్టెన్ చేయాలని, గ్రామస్తుల సహకారంతో కంప్యూటర్ విద్యను అందించడానికి ప్యానెల్ బోర్డు ద్వారా కంప్యూటర్ విద్యను అందించాలని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మన పాఠశాలను మెరుగుపరచవలసిందిగా ఉపాధ్యాయులతో అదే విధంగా గ్రామ సర్పంచి దాసర రమేష్‌తో ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు అందరితో పాఠశాలలో సుదీర్ఘ సమావేశం నిర్వహించి మన పాఠశాలను జిల్లాలో ఉత్తమ పాఠశాలగా పేరు వచ్చేలా సర్పంచ్ చరవ చూపాలని, హెడ్మాస్టర్‌కి పిల్లలను పెంచాలని మొదలగు విషయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంకా పిల్లలకు గుణాత్మక విద్యను అందించాలని, ఎఫ్ఎల్ఎస్ నందు మన జిల్లా అని మొదటి స్థానంలో ఉంచే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు. ఈనెల 21 నందు జరగబోయే ఎఫ్ఎల్ఎస్ ఎగ్జామ్‌కి మూడవ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేసి ఉంచాలన్నారు. పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ పెద్దిరాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిఆర్‌పితండా రమేష్ పాల్గొన్నారు.

# బస్సు ఆపాలని డిపో మేనేజర్‌కి వినతి

ఖానాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఖానాపురం గ్రామంలోని హనుమాన్ సెంటర్ క్రింది బస్టాండ్ రెండు సెంటర్లలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులు ఆపాలని నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ వినతిపత్రం అందించారు. ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ సెంటర్, క్రింది బస్టాండ్ రెండు కూడళ్లలో ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆపాలని కోరుతూ నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మికి స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్, వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఖానాపురం గ్రామం రోడ్డుకు ఇరువైపులా పొడవుగా సుమారు 1 కిలోమీటర్ ఉండటం వల్ల ఆర్టీసీ డ్రైవర్లు కేవలం ఒకే సెంటర్లో బస్సులను ఆపడంతో ప్రయాణికులు, మహిళలు ముఖ్యంగా వృద్ధులు, గ్రామానికి కొత్తగా వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇలాంటివి పురావృత్తం కాకుండా తప్పనిసరిగా నర్సంపేట డిపోతో పాటు ఖానాపూర్ మీదుగా



నడిచే అన్ని బస్సు డిపో మేనేజర్లకు కూడా ఇట్టి విషయాన్ని తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, గుండ్లపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ

నర్మెట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని హనుమంతపూర్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ ఇన్ఫోసిస్‌లో మేనేజర్లుగా పనిచేస్తున్న రాపాక స్వాతి, రాపాక నాగరాజు గురువారం 30వేల రూపాయల విలువచేసే రెండు కంప్యూటర్లను బహుకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాలలో రాణించి ఉన్నతశిఖరాలు చేరుకోవాలని కంప్యూటర్ పరిజ్ఞానం అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని వారు సూచించారు.



ఇన్ఫోసిస్ ఫౌండర్ సుధామూర్తి ఆశయంతో తాము పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కీర్తి రమేష్, సర్పంచి పండుగ జ్యోతి రమేష్, లయన్స్ కోఆర్డినేటర్ కృష్ణ జీవన్ బజాజ్, లయన్ పజ్జూరి జయహరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మంజుల, ఉపసర్పంచి మూల కిరణ్ కుమార్‌గౌడ్, వార్డు సభ్యులు కొర్ర పాపన్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



నెక్కొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మాజీ ఎంపీటీసీ ఈదునూరి కరమ్మ లను నర్సంపేట పిపిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్ శుక్రవారం పరామర్శించారు. నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లవుడియా తిరుమల్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కామారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కోశాధికారి కేవీ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, చల్లా రగోత్తంరెడ్డి, మాజీ పిఏ సి ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, ఎండి అమీర్, యాట వినిత్ తదితరులు పాల్గొన్నారు.

## -గాలింపు చేపడతాం...

బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. నెక్కొండ, గూడూరు, గుండెంగ, లింగగిరి క్రాస్ మార్గాల్లో సీసీ పుటేజీలను పరిశీలించి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతామన్నారు. ఇప్పటికైనా మహిళలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తం ఉండాలన్నారు. ఏమాత్రం అనుమానం వచ్చిన వెంటనే 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండలంలోని శంకరంతండా గ్రామంలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త జరుపుల హర్యాగురువారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పులమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ లావణ్య హనుమ, అమీనాబాద్ సర్పంచ్ దార రంజిత్, భూక్య మోహన్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఉపసర్పంచ్ బండి హరీష్, భద్రునాయక్, మురహరి శంకర్, గుండెబోయిన రమేష్, దామోదర్‌రెడ్డి, కొమురయ్య, బండి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీకి ఇన్ఫోసిస్‌ద్వారా కంప్యూటర్ల బహుకరణ

రఘునాథపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంకు ఇన్ఫోసిస్ సంస్థ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం ద్వారా నాలుగు కంప్యూటర్లు బహూకరించారు. పాఠశాలలో కంప్యూటర్ల అవసరాన్ని గుర్తించిన జిల్లా బాలికా విద్యాఅభివృద్ధి అధికారి గౌసియాబేగం చొరవతో బి.శ్రీనివాస్ ద్వారా ఇన్ఫోసిస్ సీనియర్ మేనేజర్ రాపాక స్వాతి సంప్రదించి, ఇన్ఫోసిస్ సుధామూర్తి ఫౌండేషన్‌కు గత నెలలో అభ్యర్థన పంపించగా, దానిని సానుకూలంగా పరిశీలించి నాలుగు కంప్యూటర్లను మంజూరు చేశారు. ఈసందర్భంగాకంప్యూటర్ల అందజేత కార్యక్రమం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హేమలత అధ్యక్షతన గురువారం నిర్వహించగా ఇన్ఫోసిస్ మేనేజర్ రాపాక స్వాతి సీఎస్ఆర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు పాల్గొని పాఠశాలకు కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ప్రతినిధులు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈయుగంలో కంప్యూటర్ విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యవసరమని తెలిపారు. గ్రామీణ బాలికలు కూడా పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతోఅవసరమని పేర్కొన్నారు.




# క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

**గ్రీన్ వుడ్ స్కూల్ వార్షిక క్రీడా వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీను బాబు**

**విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు పిలుపు**

మహాదేవపూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ స్కూల్‌లో నిర్వహించిన వార్షిక క్రీడా వేడుకలు (అన్యువల్ స్పోర్ట్స్ మీట్) ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు జట్టు భావనను (టీమ్ స్పిరిట్) పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకు పరిమితం కాకుండా క్రీడల్లో చురుకుగా పాల్గొని, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు ం ా ఎ ా ల ని ఆకాంక్షి ంచారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సర్పంచ్ హసీనా బాను, అక్బర్ ఖాన్, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, కాంగ్రెస్ రాష్ట్రాధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు, మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, ఉపసర్పంచ్ శ్రీజ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## సలాం కుటుంబానికి శ్రీను బాబు పరామర్శ

మహాదేవపూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఏర్పడింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కన్నుమూసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సలాం సాబ్ (90) నివాసాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సందర్శించారు. గురువారం వారి స్వగృహానికి వెళ్లిన శ్రీను బాబు, సలాం సాబ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ.. సలాం సాబ్ దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని, ఆయన మరణం పార్టీకి, స్థానిక నేతలకు తీరని లోటని పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆయన అందించిన సేవలు ఎల్లప్పుడూ స్మరణీయమని కొనియాడారు. "సలాం సాబ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది. ఏ కష్టం వచ్చినా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఇస్తాం" అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, ఇతర స్థానిక కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి భక్తులకు మెరుగైన వైద్య సేవలు

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా**

**మెడికల్ క్యాంపులు ఏర్పాటు**

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్**

మహాదేవపూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ సందర్శించి ఈనెల 14 నుండి 16 వరకు జరగబోయే మహా శివరాత్రి ఉత్సవాలలో, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించే మెడికల్ క్యాంప్స్, మహా శివరాత్రి జాతరలో నిర్వహించే మెడికల్ క్యాంపులకు మందులు, సిబ్బంది వసతి, త్రాగునీరు, భోజనాల ఏర్పాట్ల గురించి చర్చించి మహాశివరాత్రి జాతరకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా, వైద్య సేవలు అందించాలని సమావేశంలో వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. డిప్యూటీ డియం అండ్ హెచ్ఓలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దేవేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్, డిపిఓ చిరంజీవి, డాక్టర్ సుస్మిత, డిడియం మధు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యంయల్ హెచ్ పి డాక్టర్లు వినయ్, రమ్య, సిబ్బంది అడపరాజు, రమణయ్య, నాగరాజు, సమ్ము, నీరజ, సిబ్బంది పాల్గొన్నారు.



## అస్తవ్యస్తంగా గ్రామాభివృద్ధి నిధుల వినియోగం...!?

**ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కోట్లు ఖర్చు చేస్తున్నా..**

**సర్వాయిపేటలో అధికారుల నిరక్ష్యం..**

**ప్రజలకు ఉపయోగం లేని**

**పనులతో ప్రజాధనం దుర్వినియోగం**

**పిల్లల ఆటస్థలాలపై రోడ్లు.. ఇది అభివృద్ధేనా..?**

పలిమెల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఈజీఎస్ పథకం ద్వారా ప్రధాన రోడ్డు నుంచి ప్రాథమిక పాఠశాల ముందు సీసి రోడ్డు (రూ.10 లక్షలు) వేయాలని మంజూరు. గ్రామపంచాయతి తీర్మానం ప్రకారం అంగన్వాడీ, స్కూల్ గేటు నుంచి భవనం వరకు మాత్రమే పని చేయాలి, కానీ పాఠశాల ప్రాంగణంలో పిల్లల ఆటస్థలాన్ని రోడ్లతో కప్పేశారు. పాఠశాల ప్రాంగణం పిల్లల శారీరిక, మానసిక అభివృద్ధికి అవసరం. దానిపై రోడ్లు వేసి విద్యార్థుల హక్కులు ఉల్లంఘించారని గ్రామస్తులు ఆగ్రహం. ప్రజలకు ఉపయోగం లేని పనులు, ప్రజాధన దుర్వినియోగం. కలెక్టర్ మంజూరు చేసిన ప్రదేశంలో కాకుండా వేరే చోట పనులు చేపట్టారు, మళ్లీ అనుమతి తీసుకోలేదు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు నిబంధనలు పక్కనపెట్టారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నీరస మెటీరియల్ ఉపయోగించి పనులు పూర్తి చేసినట్టు చూపించారు. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.



## గారేపల్లిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**స్వయంగా పర్యవేక్షించిన సర్పంచ్ సడవలి**

కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని గారేపల్లి యాదవ వార్డులో గురువారం పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో సర్పంచ్ పంతకాని సడవలి ఈ పారిశుధ్య డ్రైవ్‌ను స్వయంగా ప్రారంభించి పర్యవేక్షి ంచారు. మురికిగుంటలు, పిచ్చిమొక్కల తొలగింపు..వార్డులోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికులతో కలిసి సర్పంచ్ తొలగింపజేశారు. డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయడంతో పాటు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు చీమల వంశీ పాల్గొని పారిశుధ్య కార్మికులకు సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వార్డు ప్రజలతో పాటు పంచాయతీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనాశాస్త్రాస విభాగంలో విస్తృత ఉపన్యాస కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాలనా శాస్త్రం, మానవ వనరుల విభాగం అద్వర్యంలో ఒకరోజు విస్తృత ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విభాగం విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. గంగిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ " సిద్ధాంత గ్రంథ రచనలో మెలుకువలు" అనే అంశంపై మాట్లాడుతూ సిద్ధాంత గ్రంథ రచనలో పరిశోధక విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు మరో విశ్రాంత ఆచార్యులు ఆచార్య యం.విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు వాటి ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థ పై ఏ విధంగా ప్రభావితం చేసిందో వివరించారు. ప్రొఫెసర్. పెద్దమళ్ళ శ్రీనివాసరావు, విభాగధిపతి డా. ఆకుతోట శ్రీనివాసులు, బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ డా. చీకటి శ్రీను,ప్రొఫెసర్. చొక్కయ్య, ప్రొఫెసర్. అంజయ్య, డా. ఉమశంకర్, డా.మోహన్, డా.దేవేంద్ర చారీ పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంతం నెగ్గేదెవరిదో...?

### -నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేటలో పోటీ హోరాహోరిగా కొనసాగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రాజకీయ ప్రాముఖ్యత సంతరించుకున్న నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు చాలెంజ్‌గా తీసుకున్నాయి. 23 శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకొని ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డి మున్సిపల్ ఎన్నికను ఛాలెంజ్‌గా తీసుకొని పకడ్బంధీ నిర్ణయాలతో ముందుకు సాగగా ప్రతిపక్ష పార్టీ బాధ్యులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నిలలాగానే తమ సత్తా చాటి ఎలాగైనా మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ఛాలెంజ్‌గా తీసుకున్నారు. ఈ ఎన్నిక ఇద్దరు నాయకులకు ఛాలెంజ్‌గా మారడంతో 30 వార్డులలో గెలుపు గుర్రాలను ఎంపిక చేసి టిక్కెట్ కేటాయించారు. మున్సిపాలిటి హస్తగతం కావాలంటే 30 వార్డులలో కాంగ్రెస్ పార్టీ 15 కైవసం చేసుకుంటే ఎక్స్ అఫిషియో ఓట్లతో చైర్మన్‌గిరి దక్కించుకోగలదు బిఆర్ఎస్ పార్టీకి ఈ పీటం దక్కాలంటే 17 వార్డులు గెలువాల్సి ఉంటుంది. అయితే హోరాహోరిగా జరిగిన పోటీల్లో ఎవరికి వారు తమ అంచనాలకు మించి వార్డులు గెలుస్తామని బాహాటంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇద్దరు నాయకులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుంచి నర్సంపేటలోనే మకాం వేసి వ్యూహ ప్రతివ్యూహాలను రచించుకొని పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. అధికార పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే మాధవరెడ్డి క్యాంపు ఆఫీసులోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారు. మాజీ ఎమ్మెల్యే పెదినద సుదర్శన్‌రెడ్డి పట్టణ శివారులోని గ్రీన్



రిసార్ట్ హోటల్‌లో మకాం వేసి ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఆయన కూడా తీవ్ర ప్రయత్నాలు చేశారు. దీనికి తోడు ఈ సారి మున్సిపల్ ఎన్నికలలో ఒక్క వార్డు అయినా దక్కించుకోవాలనే లక్ష్యంతో బిజెపి పార్టీ 30 వార్డులలో అభ్యర్థులను భరిలో నిలిపింది. అంతేగాకుండా జనసేనా కమ్యూనిస్టులు స్వాతంత్ర్య అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. 2013లో జరిగిన ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్నప్పటికి అప్పటి చైర్మన్ పాలెల్లి రామచంద్రయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో నాగెల్లి వెంకటనారాయణ చైర్మన్ పగ్గాలు చేపట్టారు. 2024లో జరిగిన ఎన్నికల్లో 24 వార్డులకు ఎన్నికలు జరుగగా బిఆర్ఎస్ పార్టీ 18 వార్డులను కైవసం చేసుకొని చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. 2023లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగా ఇక్కడ దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో అధికార పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతారని ఈ సారి విలీన గ్రామాలతో కలుపుకొని 30 గ్రామాలకు ఎన్నికలు జరుగా ఎక్కువ వార్డులు మాకే వస్తాయని కాంగ్రెస్, మరోవైపు బీఆర్ఎస్ పార్టీలు దీమాతో ఉన్నాయి. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇటీవల కాలంలో రూ.85 కోట్లతో పట్టణం అంతటా, వీది రోడ్లన్ని



సీసీ రోడ్లుగా మారుస్తున్నారు. అదేవిధంగా సైడు కాల్వలు, నీటి సౌకర్యం కోసం బోర్లు వేయించారు. కళ్ల ముందే అభివృద్ధి కనపడటంతో ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారని 30 వార్డులలో కాంగ్రెస్‌కు 20 నుంచి 22 వార్డులు వస్తాయని బిఆర్ఎస్‌కు 8 నుంచి 10 వార్డులు వస్తాయని సర్వేలు చెబుతున్నాయి. ఏదేమైనప్పటికి రెండు పార్టీల మధ్యనే ప్రధాన పోటీ ఉండగా నేటి లెక్కింపులో అభ్యర్థుల భవితవ్యం తెలనుంది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్సులను భద్రపరిచారు. నేడు పోలీస్ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు కొనసాగనుంది.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని టిజేఏసీ రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. గురువారం నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న తన ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఈ దేశంలో పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెట్టె నిర్ణయాలు చేసుకునే తప్ప దేశంలోని కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఇతర వర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రజలు కాయ కష్టం చేసి ప్రభుత్వానికి కడుతున్న పనులను సంపన్నులకు రాయితీలు కల్పిస్తూ అనేక సంవత్సరాలుగా వారి హక్కుల కోసం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. అదే సందర్భంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 28 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి వారికి ఉన్నటువంటి హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగిస్తూ సమ్మె చేసే హక్కు లేకుండా వేతనాలు సవరణలు చేసే చట్టాలను సైతం రద్దు చేశారన్నారు. బిజెపి



అనుసరిస్తున్నటువంటి విధానాలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్కే అన్వర్, పెండ్యాల సారయ్య, గోనె మల్లారెడ్డి, వంగాల వనాచారి, బస్కే మొగిలి, ఇండ్ల కొమ్మాలు, దేశం రాములు, ఎస్‌కే నజీర్, రాజు, మండల పైడి, మండల రాజు, నల్లగొండ సంజీవ, కాటిపాకల చేరాలు, మండల సదయ్య, నాయిని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### -సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం: ఎమ్మెల్యే దొంతి



నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఎమ్మెల్యే సారు మా గ్రామాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మండలంలోని కొండాపూర్ గ్రామం తో పాటు శివారు గ్రామాలైన మురళి నగర్ గణేష్ నగర్ గ్రామస్తులు గురువారం వినతి పత్రాలను అందజేశారు. కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు అనంతరం విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన దొంతి మాధవరెడ్డికి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ప్రహరీ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు వినతిపత్రం అందించడంతోపాటు. శివారు గ్రామాలైన మురళి నగర్ గణేష్ నగర్ గ్రామస్తులు మా గ్రామానికి పక్కా రహదారుల ఏర్పాటు చేయాలని కోరడంతో ఈ వేసవికాలంలో ఈ రెండు పరిసర గ్రామాలకు పక్కా రోడ్లు నిర్మించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే దొంతి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పోడు భూముల సమస్య కథ 50 సంవత్సరాల కాలం నుండి పెండింగ్లో ఉందని ఆ సమస్య పరిష్కారం కోసం ముందుగా గిరిజనులకు హక్కు పత్రాలు అందించి మిగతా వారికి సంబంధిత ప్రభుత్వ అధికారుల నిబంధనల ప్రకారం హక్కు పత్రాలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని ఆయనే గిరిజన, గిరిజనేతర, రైతులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామస్థుల తోపాటు మురళి నగర్ గణేష్ నగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్క ఓటరుకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికలలో విజయంకోసం పోరాటం చేసినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు, కార్యకర్తలకు, శ్రేణులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేశారన్నారు. ఈ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. రేపు ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంది కావున అభ్యర్థులు, ఏజెంట్లు నిర్ణిత సమయానికి కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. లెక్కింపు వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల, పోలిస్‌ల ఒత్తిళ్లను తట్టుకొని బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం పోరాటం చేసినా అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు, 30 వార్డుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు పకడ్బందీగా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ డా.సత్యశారద

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త


మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన నర్సంపేట మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుల్స్, అభ్యర్థుల గ్యాలరీలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు కీలక



సూచనలు చేశారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులకు, మీడియా సౌకర్యాలు పరిశీలించారు. అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ నేడు (శుక్రవారం) ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని, మొత్తం 6 రౌండ్లలో, 10 టేబుళ్ల ద్వారా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహశీల్దార్ రవిచంద్రరెడ్డి, సిఐ సాయన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖానాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ అంజద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబానికి న్యూగణేష్ ఆటో యూనియన్ సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు యాకాంబ్రం, ఉపాధ్యక్షుడు గాలిఫ్, కోశాధికారి నర్సింహారావు, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్, మాజీ అధ్యక్షుడు నాగరాజు, సురేష్, ప్రభాకర్, గాంధీ, కార్యదర్శి బుచ్చన్న, సదానందం, అజీజ్, రాంబాబు, అనిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న కాపర్ వైర్లు దొంగల ముఠా

పొలాలలో ట్రాన్స్ ఫార్మర్లపై దొంగల కన్ను

విద్యుత్ శాఖ అధికారులకు తలనొప్పిగా మారిన కాపర్ దొంగలు.

కిందిస్థాయి విద్యుత్ శాఖ సిబ్బంది సహకారమే అని ప్రజల అనుమానాలు..



**గోవిందరావుపేట/ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ప్రకృతి ప్రతికూలతలతో పోరాడుతూ, అప్పుల భారాన్ని మోస్తూ సాగు చేస్తున్న రైతులకు ఇప్పుడు కొత్త భయం పట్టుకుంది. ట్రాన్స్ ఫార్మర్లలోని కాపర్ వైర్లపై కన్నేసిన దొంగల ముఠాలు రాత్రికి రాత్రే పంట పొలాల్లోకి వెళ్లి ట్రాన్స్ ఫార్మర్లలో రాగి తీగను అవలీలగా దోచేస్తున్నారు.ఈ క్రమంలో విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. విద్యుత్ శాఖకి తలనొప్పిగా మారిన కాపర్ వైర్ దొంగలు..గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో ఈ దొంగతనాలు నిత్యకృత్యంగా మారాయి. గోవిందరావుపేట మండలంలో ఆరు నెలల్లోనే ఎనిమిదికిపైగా ట్రాన్స్ ఫార్మర్లు ధ్వంసం కావడం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెబుతోంది. తాడ్వాయిలో ఒకే రైతు దుర్గం రమణయ్య ట్రాన్స్ ఫార్మర్‌ను రెండు నెల్లలో రెండుసార్లు అపహరించడం దొంగల తెగింపుకు నిదర్శనం. వరుస ఘటనలు జరుగుతున్నా ఇప్పటివరకు ఒక్క నిందితుడినైనా పట్టుకోలేకపోవడం పోలీసు యంత్రాంగంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.పొలాల్లో ట్రాన్స్ఫార్మర్లకు రైతే కాపలా...ఒకప్పుడు కరెంట్ కోసం ఎదురు చూసిన రైతు, ఇప్పుడు ట్రాన్స్ ఫార్మర్‌ను కాపాడుకోవడానికి రాత్రిళ్లు పొలాల వద్ద కాపలా కాయాల్సిన పరిస్థితి నెలకొంది.ట్రాన్స్ ఫార్మర్ లో కాపర్ వైర్ దొంగతనంతో రోజులు గడిచినా కరెంట్ రావడం లేదు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన పది రోజుల పైనే సమయం పడుతుందని రైతులు అంటున్నారు.నీరు అందక పంటలు ఎండిపోతున్నాయనే ఆవేదన మరోవైపు. ప్రతి సారి కొత్త ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తులు, ఎదురు చూపులు రైతుకు మరింత మానసిక వేదనను మిగులుస్తున్నాయి.దొంగల ముఠాతో విద్యుత్ శాఖ సిబ్బంది కుమ్మక్కయ్యారా...? ట్రాన్స్ ఫార్మర్లలోని కాపర్ వైర్ రాత్రికి రాత్రే ఎత్తుకెళ్తున్న ఘటనలు జిల్లాలో కలకలం రేపుతున్నాయి. విద్యుత్‌ను నియంత్రించి ట్రాన్స్ ఫార్మర్ విప్పడం సామాన్యుల వల్ల కాదని ప్రజలు అంటున్నారు. సాంకేతిక అవగాహన ఉన్నవారే చేయగల పని కావడంతో లోపలివారి సమాచారం లేకుండా దొంగతనాలు జరగవన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరుస ఘటనలు జరిగినా నిందితులు దొరకకపోవడం సందేహాలను మరింత పెంచుతోంది. సంబంధిత సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి నిజం బయట పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి రాత్రి గస్తీ పెంచాలని, పాత ఇనుప సామాన్ల దుకాణాలు, కాపర్ కొనుగోలు దారులపై పటిష్టమైన నిఘా ఉంచాలని, కాపర్ వైర్ దొంగల దొంగల మూలాలు బయట పడతాయని సూచిస్తున్నారు. గ్రామాల్లో రైతులతో కలిసి నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.రైతును దొంగల బారి నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు మరింత విషమించే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే క్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం కూడా కిందిస్థాయి విద్యుత్ సిబ్బంది పై కూడా నిఘా పెట్టాలని రైతులు కోరుతున్నారు.కాఫర్ వైర్ దొంగలను వెంటనే పట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే విరమించుకోవాలి

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమ్మె

.. తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన... సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త,** కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గోవిందరావుపేట మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు జిట్టబోయిన రమేష్ అధ్యక్షతన ఆశ ,అంగన్వాడి,గ్రామపంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్ ,హమాలి,రైతు, వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ నిరసన తెలిపారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సృజన్ కుమార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక హక్కుల్ని కాల రాసిందని ఆయన ఆరోపించారు. రోజుకు 178 రూపాయలతో కార్మికుడు కనీస వేతనంగా నిర్ణయించడం ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శనమని ఆయన విమ ర్శించారు.. మంత్రులు ఎమ్మెల్యేలు లక్షలాది రూపాయల వేతనం తీసుకుంటూ కార్మికుడికి కనీస వేతన చట్టం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలకు యజమాన్యాలకు కొమ్ముకాస్తూ కార్మికులకు సమ్మె చేసి హక్కు,సంఘం పెట్టుకునే హక్కు లేదని చట్టం చేయడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులను తొలగిస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు . కార్మిక వర్గం కన్నెర్ర చేస్తే ప్రభుత్వం పతనం కావడం ఖాయమని ఆయన మండిపడ్డారు.అంతేకాకుండా వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీయడం కోసం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని ఎల్ఐసి లోకి 100 విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి దేశ ఆర్థిక వ్యవస్థకి తీరని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని అప్పగించి డిజిటల్ మీటర్లు పెట్టి వినియోగదారులపై భారం మోపడం కోసం కుట్ర జరుగుతుందని అన్నారు. విత్తన చట్టం రైతు వ్యతిరేక చట్టాలు ఇప్పటికైనా ప్రజలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గమనించాలని అన్ని వర్గాల ప్రజల ఐక్యమై పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోదిల చిట్టి బాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ , కొట్టే కృష్ణారావు మహిళా సంఘం మండల నాయకురాలు రాజేశ్వరి,సువర్ణ ,సిఐటియు మండల కమిటీ నాయకులు పద్మారాణి,ఎస్ భాగ్యమ్మ,సిహెచ్ అరుంధతి, సిహెచ్ దీప,ఏ ధనలక్ష్మి..సిహెచ్ వ ధ్యబత్తుల రమణమ్మ, సుభద్ర,గరుగు ఐలయ్య,దుస్సా సతీష్, నూకల కృష్ణ,గరుగు అయిలయ్య, సమ్మ క్కదేలు, తహరుద్దీన్,అబ్బాస్, రైతు సంఘం మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి,కాప కోటేశ్వరావు, గోపిశెట్టి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో రెస్టారెంట్ ప్రారంభం



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం వద్ద మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న రెస్టారెంట్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మంత్రి సీతక్క ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పించడంతో రెస్టారెంట్ ను ఏర్పాటు చేసుకున్నామని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ పథకం ఉద్దేశమని రామప్పకు వచ్చే భక్తులు రెస్టారెంట్ ను వినియోగించుకుని మహిళల లబ్ధిదారులకు చేయూతనివ్వాలని కోరారు. స్వయంకృషితో కష్టపడి రెస్టారెంట్ ను అభివృద్ధి చేసుకోవాలని మహిళలను సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రవిచందర్, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మిల్కురి ఐలయ్య, బండి శ్రీనివాస్, చేన్నోజు సూర్యనారాయణ, వకులాభరణం శ్రీనివాస్, భాష బోయిన పోశాలు, తడక్ల గోపాల్, కూరెల్లి రామాచారి, మహిళా సంఘాల నాయకురాలు, మహమ్మద్ షమీం, కొండ రుద్రమదేవి, పంతుల గాలమ్మ,మహిళలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేడే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు.

కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం.

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మున్సిపల్ పరిధిలోని డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ములుగు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 09 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,18 మంది కౌంటింగ్ సహాయకులు, రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డులకు గాను 07 టేబుల్స్ ఏర్పాటు చేసి 3 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఆత్మ చైర్మన్‌గా కర్ల అరుణ

మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అరు



**ప్రభాతవార్త ఏటూరునాగారం ఫిబ్రవరి 12:** మండల కేంద్రానికి చెందిన కర్ల అరుణను ఆత్మ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లా డుతూ తనపై నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇ రసవడ్ల వెంకన్న , జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, నాయకులు చిటమట రఘు , అయూబ్ ఖాన్ ,వావిలాల చిన్న ఎల్లయ్య , జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, గీకురు భాగ్య, కట్కూరి రాధిక , జిల్లా, మండల నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మంత్రి సీతక్క సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టనున్నట్ల ఆమె తెలిపారు.

## వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాప

## తల్లి ఆశీర్వాదాన్ని తీసుకున్న మంత్రి సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త**

గురువారం గోవిందరావుపేట మండల మచ్చాపూర్ గ్రామం లో గ్రామ సర్పంచ్ జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి తల్లి యొక్క ఆశీర్వాదం గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, పోచమ్మ తల్లి దేవాలయం చుట్టూ ప్రహరి గోడ నిర్మిస్తానని, తల్లిని దర్శించే భక్తుల కోసం మంచినీటి బోర్ వేయిస్తానని, గుడికి వెళ్ళే దారి సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పోచమ్మ తల్లి దేవాలయానికి పది వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. అలాగే మచ్చాపూర్ గ్రామంలో ప్రధాన సమస్య భూదాన్ సమస్య అని, ఆ సమస్య వల్ల గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, తొందర్లోనే కలెక్టర్ గారితో మాట్లాడి భూదాన్ భూముల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలే మార్గం

సిపిఎం

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గానికి పోరాటాలే మార్గమని ములుగు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి బి రెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు.గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వెంకటాపురం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శివాలయం నుండి బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బి రెడ్డి సాంబశివ మాట్లాడా రు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారం వచ్చాక భారత కార్మిక వర్గం చేస్తున్న ఎనిమిదవ దేశవ్యాప్త సమ్మె ఇది అన్నారు. కార్మికులు, కష్టజీవులు, వ్యవసాయకు కార్మికులు, రైతుల జీవన ఉపాధి మీద మునుపేన్నడు లేనంత తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. సంస్కరణ పేరిట మోడీ ప్రభుత్వం యదేచ్ఛంగా దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శతాబ్ద కాలం పాటు కార్మికులు సమరశీల పోరాటాలు అశేష త్యాగాలతో సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్ పేరిట కాలరాయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం పెట్టుకునే హక్కును 8 గంటల పని విధానాన్ని రద్దు పరచాలని చూస్తున్నారని విమర్శించారు.లేబర్ కోడులను వెంటనే రద్దు పరచాలని,




గతంలో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్దించాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ నిరుద్యోగం పై చేస్తున్న పోరాటంగా ఈ సమ్మెను చూడాలని కోరారు.వివిధ ప్రభుత్వ విభాగాలలో,ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న లక్షలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, విద్యుత్ సంస్కరణ బిల్లు, రైతులకు ప్రజ లందరికీ తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు .ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి, బిఎన్ కుమారి, రత్నకుమారి, ప్రేమ కుమారి, సడాలు, రంజిత్, జనగం శ్రీను, రాంప్రసాద్, సుధాకర్, అశోకు, ముదిబాక వీరబ్రహ్మాం, నాగమణి, ఉషా, భాగ్య, ప్రభావతి, లక్ష్మీ పోశాలు, సమ్మయ్య, నరసింహారావు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## సమస్యల పరిష్కారానికి సత్వర కృషి

సర్పంచ్ శ్రీలత



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 12:** గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సత్వర కృషి చేస్తానని ఏ టూర్ నాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యా లయంలో గురువారం సర్పంచ్ శ్రీలత అధ్యక్షతన గ్రామసభ నిర్వ హించారు. సర్పంచిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి గ్రామసభ కావడంతో కొత్తదనంతో గ్రామ సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ పలు అంశాల పరిష్కారం పై తీర్మానం చేశారు. ముఖ్యంగా ప్రధాన రహదారి పై వ్యాపారుల ఫుట్ పాతుల ఆక్రమణలపై చర్చించారు. అభివృద్ధి చెందుతున్న ఏటూర్ నాగారం గ్రామంలో పెరుగుచున్న జనాభాకు అనుగుణంగా రహదారులు వెడల్పు చేసిన ఆక్రమణలకు గురి కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఈ విషయంపై వ్యాపారులతో చర్చించి చర్యలు చేపట్టనున్నట్లు, మరియు పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్య, విద్యుత్ దీపాల నిర్వహణ, ప్రజా ఆరోగ్యం, ఇంటి పన్నుల సవరణ, అవసరా పెన్షన్ల మంజూరి ,ఇందిరమ్మ ఇండ్లు ,మహిళా శిశు సంక్షేమంపై చర్చించారు ..గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు , గ్రామ ప్రజలు హాజరు కాగా, విద్యుత్, రెవెన్యూ, పోలీస్ శాఖ, అధికారులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి , ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, బిల్ కలెక్టర్లు సర్వ వెంకయ్య, సుధాకర్ ,లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలి

రామప్పలో మంత్రి సీతక్క సంబంధిత అధికారులతో పర్యవేక్షణ



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ఈనెల 15 నుండి 17వ తారీకు వరకు రామప్పలో జరిగే మహాశివరాత్రి జాతర కోసం చేస్తున్న ఏర్పాట్లు అన్ని త్వరగా పూర్తిచేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మంత్రి సీతక్క అధి కారులను ఆదేశించారు. గురువారం పాలంపేటలోని రామప్ప దేవా లయాన్ని దర్శించుకుని అధికారులకు తగు సూచనలు చేశారు. స్వామివారి కళ్యాణం అత్యధికమంది భక్తులు చూడటానికి వీలుగా అంగరంగ వైభవంగా కళ్యాణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేవాలయం విద్యుత్ కాంతులతో విరజిల్లాలని, అలాగే పార్కింగ్, శానిటేషన్, వైద్య, మంచినీటి, సదుపాయం క్యూలైన్లు, తదితర సదుపాయాలన్నీ శనివారం వరకు పూర్తి చేయాలని అన్నారు. మహిళలకు జాగరణ భక్తులకు భక్తి భావంతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని ఈఓ ను ఆదేశించారు. పాలంపేట రామప్ప నర్సాపూర్ రోడ్డు ను త్వరితగతిన పూర్తిచేసి జాతరకు వచ్చే భక్తులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ బిల్లా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రవిచందర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సీఐ డీ సురేష్, ఎస్సై చల్ల రాజు, కాంగ్రెస్ నాయకులు, సూర్యనారాయణ, బండి శ్రీను, మిల్కురి ఐలయ్య, మామిడిశెట్టి కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శుభాకార్యానికి హాజరైన చెట్టుపల్లి.

మంగపేట ఫిబ్రవరి12, ప్రభాతవార్త..



మంగపేట మండలంలోని రాజుపేట లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్న ప్రాసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు పోట్రు సమ్మయ్య ఆధ్వర్యంలో రాజుపేట గ్రామంలో ఘనంగా నిర్వహించిన అన్న ప్రాసన్న వేడుకకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగెర్ల రాజరత్నం సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగెర్ల నాగరాజు- శ్రీలత దంపతుల కుమారుడు చిరంజీవి వివన్ కు అన్న ప్రాసన్న కార్యక్రమం నిర్వహించగా, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల నాయ కులు బసారీకారి నాగార్జున్, చెట్టిపల్లి ప్రసాద్, చెట్టిపల్లి నరసింహారావు, చెట్టుపల్లి రవి తదితర కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఆధ్యాత్మిక శోభతో రామప్ప ఆలయాన్ని సుందరీకరించాలి

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.

మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన

:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాన్ని సుందరీకరించాలని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని వచ్చే భక్తులకు అన్ని



సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి,ఆర్డీఓ వెంకటేష్ ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భారంగా యూరియా ఆన్లైన్ బుకింగ్

మల్లంపల్లి బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు

మొర్రిరాజు.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** రైతులకు యూరియా సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఆన్లైన్ బుకింగ్ విధా నాన్ని తీసుకొచ్చిందని మల్లంపల్లి బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ ఆరోపించారు. యూరియా బస్తాల కోసం రైతులు రోడ్లపైకి వస్తున్న నేపథ్యంలో ధర్నాలు, రాస్తారోకోలు జరుగకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన విమర్శించారు. ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉండగానే రైతులు తప్పనిసరిగా ఆన్లైన్‌లో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. యాప్ ద్వారా బుక్ చేసుకున్న తర్వాత కూడా రైతులు మళ్లీ ఫర్టిలైజర్ దుకాణాలకు వెళ్లాల్సి రావడం వల్ల అనవసర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. అనేకమంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, ఆన్లైన్ విధానంపై అవగాహన లేకపోవడం వల్ల ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా కౌలు రైతులకు ఈ విధానం మరింత కష్టంగా మారిందని పేర్కొన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేయడం కన్నా, ఫర్టిలైజర్ దుకాణాల్లో ఉన్న యూరియాను నేరుగా రైతులకు అందించే విధానం అమలు చేస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచన చేసి రైతులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని మొర్రిరాజు యాదవ్ కోరారు.

## పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బిజెపినాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**ఫిబ్రవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు విశాల స్పందన లభించింది. కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రావు లు డిమాండ్ చేసారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, ఏఐసిటియు, ఐఎఫ్టియు టీఎంఆర్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి వేలాదిమంది కార్మికులు కలెక్టరేట్ వరకు కార్మిక మహా ప్రదర్శనను నిర్వహించారు.. బిజెపి, నరేంద్ర మోడీ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ, ధర్న కలెక్టరేట్ దద్దరిల్లింది,ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి, రాగుల రమేష్, ఎం.ఎస్.రావు లు మాట్లాడుతూలేబర్ కోడ్స్ అమలు ద్వారా ఉద్యోగ భద్రత తగ్గించడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్‌ను ప్రోత్సహించడం, కాంట్రాక్ట్ విధానాన్ని విస్తరించడం, సమ్మె హక్కును పరిమితం చేయడం, యాజమాన్యానికి అధిక



అధికారాలు ఇవ్వడం వంటి చర్యలు కార్మికుల జీవన భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మంద భద్రయ్య, కూతురు ఇంద్రారెడ్డి, ఒదయ్య, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, సహాయ కార్యదర్శి మాస్ సావిత్రి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి దీప, బరుపట్ల మహేష్, బి సంపత్, కే రమాదేవి, కే జోష్ణ, సిహెచ్ రాజేశ్వరి, యాకూబీ, లతోపాటు వేలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు ఉద్యమిద్దాం

**ఫిబ్రవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు బీ ఆర్ ఎస్ అనుబంధ కార్మిక సంఘాలతో కలిసి ఉద్యోగ కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సందర్భంగా గురువారం రోజున బైక్, ఆటో ర్యాలీ ప్రభుత్వం మాజీ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం వినయ్ భాస్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కార్మికుల హక్కుల విషయమై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...పెట్టుబడిదారుల లాభం కార్మికుడి కష్టంతో వస్తుందని, సంపన్నుల సంపద కార్మికుడి చెమట చుక్కతో పెరుగుతుందని అన్నారు.4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షులు ఈసంపల్లి సంజీవ శ్రీధర్ రెడ్డి బాబు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నరహరి సాంబయ్య టిబిఎన్ఆర్ కే యూనియన్ నాయకులు చిలువేరు బిక్షపతి, రఘుపతి రెడ్డి, నారాయణగిరి రాజు, సిద్ధిక్ , పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజారపు రాజు, నాయకులు కార్మిక నాయకులు తిరుపతి సాంబయ్య, చారి, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ హమాలి సంఘ నాయకులు విజయ్ తదితర సంఘాల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ననే గెలిపించు

### .. కౌన్సిలర్ల అభ్యర్థుల ప్రార్థనలు..

**(పరకాల ప్రభాత వార్త**

)దేవుడా.. నన్ను గెలిపించు... కౌన్సిలర్ అభ్యర్థులు.. మా పార్టీ అభ్యర్థులనే ఎక్కువ మందిని గెలిపించండి అంటూ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులు దేవుడ్ని ప్రార్థిస్తున్నారు. ఎన్నికల ముందు ఓటర్లను దేవుడిగా భావించి వారి ముందు మోకరిల్లిన అభ్యర్థులు ఫలితాల సమయానికి దేవుళ్లను మొక్కుతున్నారు. ఓటరును ప్రసన్నం చేసుకోవడానికి ధన పంపిణీ చేసిన నేతలు నేడు దేవుడ్ని ప్రసన్నం చేసుకోవడానికి గుళ్లు, గోపురాలను తెగ తిరుగుతూ పూజలు చేస్తున్నారు. జేబులో నుండి ఎంత సొమ్ము వస్తే అంత సొమ్మును హుండీలో సమర్పించుకుంటున్నారు. నిన్న,మొన్నటి వరకూ తమ కులదైవంగా ఒక దేవతను ప్రార్థించే నేతలు నేడు ముక్కోటి దేవతల ముందు మోకరిల్లుతున్నారు. మరో గమనించదగ్గ విషయం ఏమిటంటే కొంత మంది మేడారంలో ఉన్న కోయరాజును ఆశ్రయించి తాయత్తులు కట్టుకుంటున్నారన్నా ఆశ్చర్యం లేదు. అయితే పైకి మాత్రం ఎవరికి వారు గెలుపుధీమాను వ్యక్తం చేస్తూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కౌన్సిలర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు, చైర్మన్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థులు వారఫలాలను చూసుకుంటున్నారు. పంచాంగాలు తెప్పించుకుని శుక్రవారం మాకు రాజకీయంగా ఎలాంటి ఫలితాలు వెలువడతాయో రహస్యంగా చెప్పించుకుంటున్నారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఎన్ని గంటలకు ఇంటి నుండి బయలుదేరాలి, ఎవ్వరు సెంటిమెంట్‌గా ఎదురొస్తే మంచి జరుగుతుందో కూడా ఆలోచించుకుంటున్నారు. ముందుగా తూర్పు దిశగా ప్రయాణించి ఎన్నికల కౌంటింగ్ వద్దకు వెళ్లాలా అన్న ఆలోచనలు కూడా చేసిన వారు లేకపోలేదు. ప్రచారానికి ఈశాన్యాన్ని ఎంచుకునే నాయకులు విజయం అందాలంటే ఎటువైపు నుండి పయనించాలో చెప్పాలని పండితులను ఆశ్రయిస్తున్నారు.

## జాతర ఆదాయంలో వరంగల్ 2 డిపో నెంబర్





**ఫిబ్రవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: మేడారం జాతర ఆదాయంలో వరంగల్ రీజియన్ లోని 9 డిపోలలో వరంగల్ 2 డిపో నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. మేడారం జాతర ముందు నుండి ప్రీ మేడారం, మేడారం, పోస్ట్ మేడారం అంతా కలిపి రీజియన్ లోనే అత్యధిక ఆదాయం సాధించిన డిపో గా వరంగల్ 2 డిపో మొదటి స్థానంలో నిలిచింది. ఈ జాతరలో వరంగల్ 2 డిపో మొత్తం ఆదాయం 4 కోట్ల 61 లక్షల 28 వేల 361 రూపాయలుగా నమోదయింది. ఈ డిపో బస్సులలో మొత్తం 3 లక్షల 41 వేల 593 మంది జాతరకు భక్తులు ప్రయాణించారు. మొత్తం 5 లక్షల 92 వేల 950 కిలోమీటర్లు తిరగగా, మొత్తం జాతరకు వరంగల్ 2 డిపో నుండి 5,344 టిప్పులు జాతరకు తిరిగాయి. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాటూరి రవిచందర్ ప్రభాతవార్త తో మాట్లాడుతూ అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన ఘనత డ్రైవర్, కండక్టర్ల దేనని, అలాగే వారికి సహకరించిన ట్రాఫిక్ సూపర్వైజర్లు, మెయింటెనెన్స్ సిబ్బంది కృషి వల్ల రీజియన్ లోనే అత్యధిక ఆదాయం తీసుకువచ్చామని, ఈ ఘనత వారికే చెల్లుతుందని అన్నారు. అలాగే మాకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ డిపో అభివృద్ధికి, అత్యధిక ఆదాయం తీసుకురావడానికి సహకరించిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాతర విజయవంతం చేసి అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన డ్రైవర్లకు, కండక్టర్లకు, వారికి సహకరించిన ట్రాఫిక్ సిబ్బందికి, మెయింటినెన్స్ సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ జె. భవాని, అసిస్టెంట్ ఇంజనీర్ పి. ముత్తయ్య, డిఎం ఆఫీస్ సూపరిన్టెంట్ ఎం. సురేష్ బాబు, జెబిఎం మేనేజర్ యువతేజ, సేఫ్టీ వార్డెన్ ఎస్. బాబురావు, ఏడిసి కె. శ్యాంసుందర్, ఎలక్ట్రికల్ ఇంచార్జ్ చంటయ్య తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు నారాయణగిరి విద్యార్థులు ఎంపిక

**ధర్మసాగర్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):**



ఈ నెల 9, 10 తేదీలలో హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ధర్మసాగర్ మండలం జెడ్పిహెచ్ఎస్ నారాయణగిరి విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జూడో పోటీలలో ఏ. అన్వేష్, జి. మల్లేశ్వర్, సి.హెచ్. శరవన్, కె. ఆర్యన్ వర్మ, కె. సుమంత్, జి. శ్రీరామ్‌లు ఉత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామ్ ధన్, గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులకు రవాణా ఖర్చులు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ కనక లక్ష్మి ్మ, ఫిజికల్ డైరెక్టర్ ఎం. సురేష్, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడు దేవర కార్తీక్‌కు ఘన సన్మానం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త ):**



ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి దేవర కార్తీక్ ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్పూర్‌లో నిర్వహించిన జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌బి హెచ్‌హెచ్ఎస్ ఎన్జీవో సంస్థ తరఫున చంద్రశేఖర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం విద్యార్థి కార్తీక్‌కు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సహాయాన్ని మనీష్ గోరె సమర్పించారు.కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు కార్తీక్‌ను అభినందిస్తూ ఆయన భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అలాగే పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగేలా మార్గదర్శకత్వం వహించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసన్నను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, కిరణ్ మై, రామకృష్ణ, సుధీర్ రెడ్డి, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడతున్న నిందితులు అరెస్ట్

## నలుగురు మైనర్లతో సహా ఏడుగురు రిమాండ్

**వరంగల్ క్రైం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం, సిసి ఎస్ పోలీసులు సంయుక్తంగా గురువారం అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజీ 21, హనుమకొండ, ఉర్సు సంతోష్ 27, జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన జైదా రామ!!కష్ణ 32, వారిగా గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గం, ఒకే ప్రాంతం, ఒకే చోట నివాసం ఉంటున్నారు. ఈ ముఠా పార్కుచేసి



వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలకు పాల్పడ్డారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో పాటు, హైదారబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్ర పర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా, సంగెం, హసన్‌పర్తి, మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున ఆరు చోరీలకు పాల్పడ్డారు. ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుందగా చోరీ చేసిన రెండు వాహానాలపై ఆరుగురు నిందితులు వెళ్తుండగా అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహానాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, సంగెం ఎస్.ఐ వంశీ !!కష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

**వరంగల్ సిటి ఫిబ్రవరి12 ప్రభాతవార్త**



కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రక్షి ంచుకుందామని, హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను టీడబ్ల్యూజేఎఫ్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసేవరకు జాతీయ కార్మిక సంఘాలతో ఐక్యంగా పోరాటం కొనసాగుతుందన్నారు. రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి రెండు చట్టాలు కూడా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల కనీస వేతనాలకు సంబంధించి గురుబక్ష్ మతీజియా వేజ్ బోర్డు సిఫారసులను కేంద్రంఅమలుచేయడం లేదని ఆరోపించారు. ఉన్న చట్టాన్ని కోడ్ లుగా మార్చి పాత్రికేయరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, మచ్చిక వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రాల శ్రీనివాస్, బండారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పీజీ మూడో సెమిస్టర్ పరీక్షల పరిశీలన

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పి.జి. మూడవ సెమిస్టర్ పరీక్షల నిర్వహణను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.పి.శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. కాంపస్‌లోని కామర్స్ కళాశాల, నగరంలోని మాస్టర్ జీ డిగ్రీ కాలేజీ, న్యూ సైన్స్ డిగ్రీ అండ్ పి.జి. కాలేజీలలో పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహా చారి, అధ్యాపకులు డా.ప్రగతి, డా.ఫణీంద్ర తదితరులు వీరి వెంట ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

## ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

**వరంగల్ సిటి ఫిబ్రవరి12 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు అన్నారు. ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అధ్యక్షతన నాయకులు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పాశం రవి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఏఐసిటీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, బిఆర్టియు నాయకులు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, ఏఐసిసిటియు అక్కనపల్లి యాదగిరి, ఎస్కేయం (సంయుక్త కిసాన్ మోర్చా )రాచర్ల బాలరాజు, సోమిరెడ్డి శ్రీనివాస్ బి కే యం యు రాష్ట్ర అధ్యక్షుడు టి వెంకట రాములు పాల్గొని దేశవ్యాప్త సమ్మెను వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా సాధించుకున్న కార్మిక హక్కులను పెట్టుబడుదారులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు తెస్తున్నారని అన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేసి, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కటినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందని ధ్వజమెత్తారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలోకి తొక్కి కార్మికులు వెట్టి చాకిరి చేసే విధంగా ప్రయత్నంసాగితుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ కొత్త చట్టంతో నీరు గార్చే విదంగా ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం కార్మిక హక్కులను కాపాడుకోడం కోసం పెద్ద ఎత్తున సమ్మెలు చేయడం జరిగింది. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ భాషా మియా, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, ఎం సి పి ఐ యు నగర కార్యదర్శి మాలోత్ సాగర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూ ర్ కుమార్, ఏ ఐ సి టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రా ప్రతాప్, సుంచు జగదీశ్వర్, ఇనుముల శ్రీనివాస్, దిడ్డి కుమార్ స్వామి మార్కెట్ మాజీ చైర్మన్ టి రమేష్ బాబు, ఐద్వా నాయకురాలు నళిగంటి రత్నమాల తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

# మున్సిపల్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వర్ధన్నపేట ఫిబ్రవరి 12 ప్రభాత వార్త**



రెండవ ఆర్డినరీ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి. కౌంటింగ్ హాల్స్‌లో ఏర్పాటు చేసిన టేబుళ్ల సంఖ్య, సిబ్బంది నియామకంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను పర్యవేక్షి ంచారు. ప్రతినిధుల వసతులు అభ్యర్థులు వారి ప్రతినిధుల కోసం చేసిన ప్రత్యేక ఏర్పాట్లను సమీక్షి ంచారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీఆర్‌డీఓ సీఈఓ రాంరెడ్డి, వరంగల్ ఆర్డీఓ సుమ, వర్ధన్నపేట సీఐ కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల నిరాహారదీక్షకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**వర్ధన్నపేట ఫిబ్రవరి 12 ప్రభాత వార్త**



ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ఆకేరు వాగు వద్ద ఉన్న తాటివనంలో కె.జి.కె.ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గౌడ్స్ ఐక్యతను నిరూపించాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ పిలుపు మేరకు గీత కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వం రానున్న ఆర్థిక బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కెటించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అమలు చెయ్యాలని డిమాండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం యాకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సట్ల సూరయ్య, కమిటీ డైరెక్టర్స్ కొమ్మటి కుమారస్వామి, బూర సంపత్ గౌడ్, సట్ల నర్సింహులు, మెరుగు రాజారాం, మండల సమ్మయ్య, మడ్డి రాజయ్య గౌడ్, సమ్మెట సమ్మయ్య, బాలగొని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితం... కొడ్వటూరు సిద్ధేశ్వరాలయం..

**- నేటినుంచి సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**

**- హాజరుకానున్న అతిరథ మహారథులు**

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : అత్యంత మహిమాన్వితమైన బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో నేడు (శుక్రవారం) బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ప్రతీఏటా నిర్వహించే బ్రహ్మోత్స వాలకు జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక పొరుగు జిల్లాలైన నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి



భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఈసారి జరిగే బ్రహ్మోత్స వాలకు హాజరయ్యే భక్తుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. హాజరయ్యే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తుల కొంగుబంగారంగా కొలిచే శ్రీ స్వయంభూః సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభంగా జరగనున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉత్స వాలను వీక్షించేందుకు భక్తులు పోటీపడుతారు. 13న ప్రారంభమయ్యే ఉత్స వాలు 15వ తేదీన ముగుస్తాయి. ప్రతీనిత్యం ఆలయంలో పూజలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, 16న అగ్నిగుండం కార్యక్రమం ఉంటుందని ఈవో చిందం వంశీ తెలియచేశారు.

**- గుహలు.. సొరంగమార్గాలు..:**

బాలసిద్ధులు గుడి నుండి గర్భాలయం వరకు ఉన్న సొరంగ మార్గం ద్వారానే రుషులువెళ్లి పూజలు జరిపించేవారని, ఇది గమనించిన దొంగలు సొరంగం నుండి వచ్చి



విలువైన వస్తువులు, హుండీ దొంగిలించడంతో దానిని మూసివేశారు. అలాగే కొన్నె, సిద్దెంకి, కొలనుపాక సోమేశ్వరాలయం వరకు సొరంగమార్గాలున్నది నిజమా కాదా అని తేల్చుకోవడానికి గ్రామానికి చెందిన పలువురు సాహసంతో రెండుపర్లాంగుల వరకు వెళ్లగా అక్కడ రాతి తలుపులతో మూసి ఉండటంతో వాటిని తాకే సాహసం చేయక వెనుదిరిగి వచ్చినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతారు. అలాగే పెద్దగుండం సమీపంలోపూదోట ఉంది. అంతేగాక ఔషధవనమూళికలు పెద్దఎత్తున ఉన్నట్లు పెద్దల ద్వారా వెల్లడవుతుంది. గుట్టక్రింద బావిలోని నీరుసేవిస్తే అనారోగ్యం బారిన పడరని, పసరికలు తగ్గుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. నైజాంనవాబు సైతం ప్రత్యేకించి ఈబావి నీరు తెప్పించుకుని సేవించేవాడని పెద్దలు చెబుతున్నారు.

**- దినదినం పెరుగుతున్న సిద్ధయోగ లింగం..:**

మహిమాన్వితమైన సిద్ధయోగ లింగం దినదినం పెరుగుతుందని భక్తులు, ఆలయ పూజారులు చెబుతున్నారు. వంద సంవత్సరాల క్రితం లింగంచుట్టు కొలత 21 ఇంచులని ప్రస్తుతం 27ఇంచులుగా చెబుతున్నారు. ఇందుకు లింగంపై అమర్చిన నాగప్రతిమను ఉదాహరణగా చూపుతున్నారు. అంతేగాక ఈ గుట్టపై ఆంజనేయస్వామి గుడి, భైరవ ఆలయాలు ఉన్నాయి. ప్రతీసంవత్సరం వైశాఖ మాసంలో మెరిమిడి పేరిట స్వామి వారికి ఆరురోజులపాటు ఉత్స వాలు జరుగుతాయి. పంచామృత సహస్ర రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, అగ్నిగుండాలు నిర్వహించుట ఆలయ ప్రత్యేకతలు. ప్రస్తుతం ఈ ఆలయ మహిమలు పల్లెలతోపాటు పట్టణాలు, ఇతర రాష్ట్రాలకు పాకడంతో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. అలయంవద్ద మరింత అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ముదాహానం.

**- హజరుకానున్న అతిరథ మహరథులు..:**

అత్యంత మహిమాన్వితమైన బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలకు అతిరథ మహరథులను ఆహ్వానించినట్లు సర్పంచ్ నీల కవిత మురళి తెలిపారు.



**- భక్తులకు ముమ్మర ఏర్పాట్లు..:**

**ఆలయ ఈవో చిందం వంశీ**

స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చేభక్తుల సంఖ్య ప్రతీఏటా పెరుగుతుండడంతో వారికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానం ఈవో చిందం వంశీ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాలుగురోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్స వాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ఈసందర్భంగా కోనేటిలో భక్తులు స్నానమాచరించేందుకు వీలుగా పరిశుభ్రమైన నీటిని నిలువ ఉంచే ఏర్పాట్లు చేశామని తెలిపారు. బ్రహ్మోత్స వాలు జరిగే ఆవరణలో విద్యుత్ దీపాలు, తడకల పందిళ్లు, పేయింటింగ్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. తాగునీటి, మూత్రశాలల కోసం ప్రత్యేకచర్యలు తీసుకున్నామన్నారు. అర్చకులు ఓం నమః శివాయ, ఎం. సంఘమేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కీలకం..

**- అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**



జనగామ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల్లో అత్యంత కీలకదశ అని, ప్రతీ అంశంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాదర్శకత, సమయపాలనతో కౌంటింగ్ నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం జనగామ మున్సిపాలిటీపరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. జనగామ పట్టణంలోని ఏకశిల బి.ఎడ్. కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, టేబుల్ అమరికలు, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా చర్యలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, త్రాగునీరు-శౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫరా ఇతర మౌళికవసతులపై విపులంగా పరిశీలించి, కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలక దశఅని, ప్రతి అంశంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకత, సమయపాలనతో కౌంటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, డీఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్‌కు బందోబస్తు ఏర్పాటు

జనగామ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



జనగామ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జనగామ ఏసీపీ పండేరే చేతన్ నితిన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కౌంటింగ్ బందోబస్తుకు హాజరయ్యే పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఏసీపీ పండేరే చేతన్ నితిన్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం, పరిసర ప్రాంతాల్లో తగినంత పోలీసు బలగాలను మోహరించి, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి చర్యను ముందస్తుగా తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఫలితాలు ఎలా వచ్చినా, గెలుపు-ఓటమి ఎలా ఉన్నా ఎలాంటి ర్యాలీలు, విజయోత్స వాలు, నిరసనలు లేదా అల్లర్లు అనుమతించబడవని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమల్లో ఉందని, సెక్షన్ 144 కూడా అమలులో ఉన్నందున గుంపులుగా గుమికూడరాదని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయపార్టీ నాయకులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబందించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియకి ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. నేడు (శుక్రవారం) జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపైన సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం గూగుల్ మీటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళి ప్రకారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో ప్రతిదశను స్పష్టంగా అమలుచేసే విధంగా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు సిబ్బందికి ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. లెక్కింపు కేంద్రంవద్ద మూడుస్థాయిలలో భద్రతా ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో మొత్తం ప్రక్రియ కొనసాగుతుందని, అభ్యర్థులు, వారిఎన్నికల ఏజెంట్లకు గుర్తింపుకార్డుల ఆధారంగా ప్రవేశం కల్పించేలా చూడాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే తెరవాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో మొదటగా పోస్టల్‌బ్యాలెట్ పేపర్లను లెక్కింపు ఉంటుందని, చెల్లుబాటు అయ్యే ఓట్లను, చెల్లని ఓట్లను వేరుచేయాలని, అన్ని నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం మాత్రమే పోస్టల్ ఓట్లను లెక్కలో చేర్చలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం పోలింగ్ కేంద్రాల్లో వినియోగించిన బ్యాలెట్‌బాక్స్ లను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచి లెక్కింపు ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసేలా అధికారులు వారి విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ వీసీలో ఆర్డీవోలు, మాస్టర్ ట్రైనర్లు, ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపరవైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు



తదితరులు పాల్గొన్నారు.

**-కౌంటింగ్‌కు సంబంధించిన వివరాలు..:**

జనగామ మున్సిపాలిటీకి సంబంధించి 30వార్డులకు గాను 30టేబుల్స్ ఏర్పాటుతో 30బృందాలు ఉంటాయని, ప్రతీ టేబుల్ దగ్గర ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్ ఉంటారని, ఇద్దరు అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్‌వైజర్లు ఉంటారని, అదేవిధంగా ఆరు బృందాలు రిజర్వుడ్‌గా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీకి సంబంధించి 18వార్డులకు గాను 18టేబుల్స్ ఏర్పాటుతో 18బృందాలు ఉంటాయని, ప్రతీటేబుల్ దగ్గర ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్‌వైజర్లు ఉంటారని, ఇందులో నాలుగు బృందాలు రిజర్వుగా ఉంటాయని తెలిపారు.

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

చిల్పూర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులువెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు స్వామి వారి కల్యాణం ఈనెల



23 సోమవారం నుండి ప్రారంభం కానున్నందున ఈనెల 28న శనివారం స్వామివారి కళ్యాణ మహోత్స వం ఉన్నందున ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలో వారి నివాసం వద్ద కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యేచే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, దేవాలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త





అనుమతులకు అవకాశాలు లేని చోట లౌక్యంతో అధికారులతో కలిసి పనిచేసి మారుమూల ప్రాంత రైతులకు ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో జిల్లాలోనే ప్రప్రధమంగా ఆటోమేటిక్ విద్యుత్ సబ్స్టేషన్ ఎమ్మెల్యే దొంతి గురువారం లాంచనంగా ప్రారంభించారు. ముందుగా కొండాపూర్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే దొంతికి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలకడంతో పాటు పూల వర్షం కురిపించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో పాటు ఎమ్మెల్యే దొంతి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యుత్ సబ్స్టేషన్ సరఫరాకు సంబంధించిన కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం స్థానిక సర్పంచ్ అబ్బురమైన లలిత సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్యలతో బాధపడుతున్న అన్నదాతలకు ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయడం కోసమే ఈ నూతన సబ్స్టేషన్ ను ఏర్పాటు చేశామని యుద్ధ ప్రాతిపదికన కేవలం ఎనిమిది నెలల్లోనే అధునాతన పరికరాలతో విద్యుత్ శాఖ అధికారుల ప్రత్యేక చొరవతో సబ్ స్టేషన్ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. గ్రామస్తుల సహకారం విద్యుత్ శాఖ అధికారుల చొరవ మరువలేనిదని ఆయన కొనియాడారు. పోడు బీడు భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం అనుమతులు అవకాశాలు లేని చోట లౌక్యంతో పనిచేశామన్నారు. ఈ ప్రాంతం పై ఉన్న తపనతో మక్కువతో అధికారులు రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ను అందించాలని సంకల్పం తీసుకున్నారని అదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన కోరారు. రెండు పంటలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని లో వోల్టేజీ సమస్యను వేసవికాలంలో సైతం అధికమిస్తామన్నారు. జిల్లాలోనే ఆటోమేటిక్ సబ్స్టేషన్ అనతి కాలంలో ఏర్పాటు చేసుకొని ప్రారంభించుకోవడం ఆనందకరమన్నారు. ప్రతి ఇంట్లో తప్పనిసరిగా విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసుకొని 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా పొందాలని, 200 యూనిట్లకు ప్రజా ప్రభుత్వమే బిల్లు కడుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి తాసిల్దార్ ముప్పుకృష్ణ. ట్రాన్స్కో డి ఈ ఆపరేషన్ నర్సంపేట తిరుపతి, డిఈ.హార్జీ సివిల్ ఈఈ భూక్య వెంకట్ రామ్. నర్సంపేట ఏడిఈ బి లక్ష్మణ్. కన్స్రక్షన్ ఏడీ డి జానకిరామ్ రెడ్డి. టి ఆర్ ఏ డి ఎం సర్వేశ్వర్. ప్రొటెక్షన్ ఏడి ఈ రవికుమార్. సివిల్ ఏఈ వరప్రసాద్ ఇన్చార్జి ఏయి మధుకర్ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ వైస్ చైర్మన్ వివిధ గ్రామాల సర్పంచులు. స్థానిక ఉపసర్ప కల్తి వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ వైలాల్ అశోక్.గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా వెంకటనారాయణ. మార్కెట్ డైరెక్టర్ జ్యోతి. విద్యుత్ సిబ్బంది. పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

### -పట్టణంలో కార్మిక వర్గం భారీ ప్రదర్శన

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త




కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నర్సంపేట పట్టణంలో బి ఆర్ టి యు, ఏఐఎఫ్టియు (న్యూ) ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, టియుసి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం యాకూబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్పొరేటు బహుళ జాతి యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా 4 లేబర్ కోడులను తీసుకువచ్చారని కనీస వేతనం అమలు చేయాలని, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉన్న చట్టాలను సవరణలు చేయడం సరికాదని రైతాంగం హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న విధంగా కార్మికుల కూడా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువల లలిత, కార్యదర్శి సంధ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి కందికొండ రాజు, నాయకులు రాజు, నాగులు, మంద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

**దుగ్గొండిలో....**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ రద్దయ్యేంత వరకు సమ్మె ఆగదని సిపిఎం, ఎంసిపిఐయు, సిపిఐఎంఎల్, పీడీఎస్‌యు, సీఐటియు, ఏఐసిటియు, ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మండలంలోని గిర్నిబావిలో వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. 8గంటల పనిదినాలను కొనసాగించాలన్నారు. కార్మికులకు భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఉపాధిహామి పథకం పేరును కొత్త పేరును రద్దు చేయాలన్నారు. పాతదానిని కొనసాగించాలన్నారు.

రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. లేబర్ కోడ్ రద్దయ్యేంత వరకు సమ్మె చేస్తామన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసి దానిస్థానంలో జీరామ్‌జీ పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదలపై పెనుభారం మోపుతున్నారన్నారు. కాగా ధర్నాతో రెండు గంటలు చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి చొరవతో ధర్నాను విరమింప చేశారు. నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత పూచిపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్, కుసుంబ బాబురావు, రాసమల్ల కొమురయ్య, అక్కపెల్లి సుధాకర్, కృష్ణారెడ్డి, చల్లానర్సింహారెడ్డి, చిలువేరు నారాయణ, భూమయ్య, జక్కుల తిరుపతి, యాకుబ్, గంగాడి అశోక్‌రెడ్డి, సిరిబొమ్మల భాస్కర్, మేర్గు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కార్మికుల పొట్టగొడుతున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని నిరసిస్తూ చేపట్టిన సార్వత్రిక బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల కోఆర్డినేటర్ పరికి మధూకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, మహిళా కూలీల సంఘం జిల్లా కన్వీనర్ మొగులోజు శారదలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, మొగిళి జనార్ధన్‌రెడ్డి, అలువాల కళ్యాణి, గర్నెపల్లి రాజు, మార్గం రాజ్‌కుమార్, కోరె కార్తిక్, ఉపేందర్, రవీందర్, సరోజన, పిట్టల సుధాకర్, నూకల లక్ష్మి రాధిక తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

నల్లబెల్లిలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం,ల ఆధ్వర్యంలో ట్రాన్స్ పోర్ట్, మిల్ హామాలీ, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతు కూలీలతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక రైతు, ఉద్యోగ ప్రజావ్యతిరేక, బిల్లులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ట్రంప్ కు దాసోహం అవుతున్న మోడీ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టి, రష్యాతో సహా ఇతర దేశాల్లో చౌకగా దొరికే చమురు ఇతర వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసుకొంటూ, అమెరికా వస్తువులను ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతి చేసుకొంటూ,దేశ ఉత్పత్తుల ఎగుమతులపై విపరీతమైన పన్నులను చెల్లిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి, సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ సిపిఎం సీనియర్ నాయకులు కడియాల వీరాచారి. బొడిగె సమ్మయ్య, ఎంసిపిఐ (యు)మండల కార్యదర్శి దామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్త పడాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త





రాభోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ ఏఈ మంగిలాల్ అన్నారు. మండలంలోని స్వామిరావుపల్లె గ్రామంలో రికార్డులను గురువారం తనిఖీ చేశారు. అనంతరం బోరింగ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా బోరింగ్ రిపేర్‌లో ఉన్న పైప్‌లైన్ లీకేజి అయినా వెంటనే మరమ్మత్తు అయ్యే విధంగా చేయాలన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం అయ్యే విధంగా చేయాలన్నారు. రికార్డులను పూరినత స్థాయిలో వ్రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ శిరీష, పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలు గురువారం బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీలోని బొడ్రాయి, పోచమ్మ దేవాలయాలు ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకలను కాలనీ వాసులు ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. ఉదయమే కాలనీ పెద్దలు స్థానికులు కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ దేవతల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పోచమ్మ ఆలయం వద్ద బోనాలు సమర్పించారు. పిల్లా పాపలతో పాడి పంటలతో చల్లంగా ఉండాలని వారు వేడుకున్నారు. కాగా బందువులు తరళిరాగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

**-వేడుకలకు సర్పంచ్ సహకారం....**

కాగా చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డిలు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేడుకల నిర్వాహణకు సర్పంచ్ తన వంతుగా 30వేల ఆర్థిక సహాయం అందించారు. కాగా ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ దంపతులకు కాలనీ పెద్ద బర్ల దేవదాసు ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## జల్లిలో అక్షరభ్యాస కార్యక్రమం

చెన్నారావుపేట ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరభ్యాసాన్ని నిర్వహించారు. ఈ మేరకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలోని మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు మండల విద్యాశాఖాధికారిని బైరి సరళ గ్రామ ఉపసర్పంచ్ మేర్గు బాబుల ఆధ్వర్యంలో వారికి అక్షరభ్యాసం చేయించారు. ఇలాంటి వయసులో చిన్నారులకు ఆటపాటలు ఎంతో ముఖ్యమన్నారు. చదువుల పట్ల ఆసక్తిని కనపడేలా వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యాభ్యాసానికి సంబంధించిన పరికరాలను ప్రదర్శించి బయాన్ని పోగొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి, రజిత, అంగన్‌వాడీ హెచ్‌ఎం ఈర్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, పున: ప్రతిష్ఠాపన మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను వివిధ శాఖల అధికారులు, గుత్తేదారులతో కలిసి పరిశీలించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ కొరకు చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం, పోలీస్ శాఖతో సమన్వయం చేసి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తి, శాంతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, ఎర్రబెల్లి రవీందర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ను కలిసిన నాయకులు

**రేగొండ సర్పంచ్, తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని వినతి**

రేగొండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం పొంది సర్పంచ్ గా గెలుపొందిన రేగొండ గ్రామ సర్పంచ్ వారణాసి మోనికపై, అందుకు సహకరించి నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ జారీ చేసిన రేగొండ తాసిల్దారిపై చర్యలు తీసుకోవాలని గురువారం రేగొండ మాదిగ జాగృతి సంఘం నాయకులు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ను కలిసి వినతి పత్రం అందజేశారు. రేగొండ గ్రామానికి చెందిన వాన రాసి మోనిక తమ్మాల కులానికి చెందినది అయినప్పటికీ దురుద్దేశంతో నకిలీ ఎస్సీ కుల సర్టిఫికెట్ తీసుకొని సర్పంచ్ గా గెలుపొంది ఎస్సీలకు తీరని అన్యాయం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సహకరించి నకిలీ కుల ధ్రువీకరణ పత్రాన్ని జారీచేసిన రేగొండ తాసిల్దార్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరిద్దరిపై చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేయాలని వారు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ను కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం గౌరవ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లారీలు డీ.. డ్రైవర్ మృతి

రేగొండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున మండల కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదు నుండి కాళేశ్వరం వైపుకు వెళుతున్న లారీ భూపాలపల్లి నుండి బొగ్గులోడుతో వెళ్తున్న ఇసుక లారీ రేగొండ మండల కేంద్రంలోని పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో హైదరాబాదు నుండి కాళేశ్వరం వైపుకు వెళుతున్న లారీ డ్రైవర్ లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. తీవ్ర గాయాల పాలైన లారీ డ్రైవర్ను పోలీస్ సిబ్బంది జెసిబి సహాయంతో బయటకు తీసి 108 లో చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించారు. లారీ డ్రైవర్ యాదాద్రి జిల్లా నారాయణపురం మండలం పోతులాపురం గ్రామానికి చెందిన పొట్ట నరేష్ ( 31 ) అపస్మారక స్థితికి చేరుకోవడంతో ఎంజీఎం నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

# కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకున్న ములుగు ఎన్నికల అబ్జర్వర్

మహాదేవపూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం క్షేత్రాన్ని ములుగు జిల్లా ఎన్నికల పరిశీలకులు గంగాధర్ గురువారం సందర్శించారు. క్షేత్రానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ముందుగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్న గంగాధర్, స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శుభప్రదాయిని శ్రీ శుభానంద దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆయనకు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అర్చకులు శరత్ చంద్ర శర్మ, శ్రావణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.




# ఇబ్రాహింపల్లిలో ఘనంగా 'ఇందిరమ్మ ఇళ్ల' మంజూరు పత్రాల పంపిణీ

**ప్రజా ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే బిల్లులు**

**ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన రాజేష్**

కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా చేపట్టిన ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇళ్ల పథకం' పంపిణీ కార్యక్రమం ఇబ్రాహీంపల్లి గ్రామ పంచాయతీలో వైభవంగా జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ దబ్బెట సరోజన రాజేష్ గురువారం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు.

**పారదర్శకమైన చెల్లింపులు..**

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణ పురోగతికి సంబంధించిన ఫోటోలను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయడం ద్వారా బిల్లుల విడుదలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు.

**ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి..:** ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక సౌకర్యాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకుని, త్వరతగతిన ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేసుకోవాలని సర్పంచ్ కోరారు. పేదలకు గూడు కల్పించడంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకరయ్య, వార్డు సభ్యులు మంతెన చిరంజీవి, మంతెన మొండి, మంతెన రాకేష్, కుడుదుల సమ్మక్క, సన సుల్తానా, కోరుకొప్పుల జిలేష్, మంతెన స్వప్న పాల్గొన్నారు. అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ చాంద్, చీటి శైలజ, పెరక బాపు, మంతెన పున్నం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం మానవ హక్కులను కాపాడాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థ మానవ హక్కులను కాపాడుతూ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాల్సిన బాధ్యత కలిగి ఉందని కేయూ ప్రభుత్వ పాలన శాస్త్రం పూర్వ ఆచార్యులు, కేయూ మాజీ రిజిస్ట్రార్, ఆర్ట్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య జి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపచయ్య నవీన్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం సంపూర్ణంగా అమలవడం లేదని, ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇంకాదూరంగానే ఉందని వ్యాఖ్యానించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ మానవ సమాజం ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసంతో ఉందని, ప్రజలనమ్మకాన్ని ప్రభుత్వాలు గౌరవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కృష్ణమాచారి ఆచార్య కిష్టయ్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సాహిత్యవేత్తలు, ఇతరులు పాల్గొన్నారు.

# యంజెపి పాఠశాలలో వైద్య శిబిరం

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి12, ప్రభాత వార్త:



మండలంలోని యంజెపి పాఠశాలలో మండల వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు, డాక్టర్ సంధ్య అధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎలర్జీ మరియు ఇతర సమస్యలు ఉన్నవారికి మందులు పంపిణి చేసి, కుష్టు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారద ,హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత ,స్టాఫ్ నర్సులు అస్త్ర, శ్వేత పాల్గొన్నారు.

# నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు ప్రత్యేక పూజలు

మహాదేవపూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



కాళేశ్వరంలో గల ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేశారు. ఆలయ అర్చకులు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా శ్రీ సుభానంద దేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అర్చకులు స్వామి వారి శేష వస్త్రంతో ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో 163(143) సెక్షన్ అమలు

**మహాబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :**




సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా జిల్లా ఎస్పీ శభరిష్, ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు, సూచనల ప్రకారం కౌంటింగ్ కేంద్రం వద్ద ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా ఏర్పాట్లలో భాగంగా నేడు ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఆర్ టీ సి బస్టాండ్ నుండి ఈదులపూసపల్లి, కేసముద్రం వైపు వెళ్ళే అన్ని రకాల వాహనాలు రామచంద్రాపురం మీదుగా పి ఎస్ ఆర్ కన్వెన్షన్ ప్రక్కనుండి వెళ్లవలెను. కేసముద్రం, ఈదులపూసపల్లి నుండి మహబూబాబాద్ కు వచ్చే అన్ని రకాల వాహనాలు పి ఎస్ ఆర్ కన్వెన్షన్ ప్రక్కనుండి రామచంద్రాపురం మీదుగా మహబూబాబాద్ టౌన్ లోకి రావాల్సిందిగా మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు.

## కదం తొక్కిన కార్మిక వర్గం

### బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్.

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి12,ప్రభాత వార్త:**

ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, టియుసిఐ, ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిరసన సభ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగన్న. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్. అధ్యక్షతన జరిగింది. ఈ సభకు సమ్మెకు మద్దతుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేస్ పల్లి నవీన్, సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమోళి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అలవత్ లింగన్న. టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడుల అమలుతో 40 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికి పోయేలా కార్పొరేట్లు లాభాలు పోగేసుకోవడానికి మార్గం సుగమం చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ దౌర్జన్యపూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసిందన్నారు. ఇది రాజ్యాంగం లోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ సిఫారసులను పూచిక పుల్లల తీసి పారేశారు. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారు. కానీ ఈ లేబర్ కోడ్ లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు సంఘటితమైన హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపారు. ఉద్యోగ భద్రత పట్ల యజ మాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారు. హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మినెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారు. కోర్ ఆక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్టు కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేశారు. ఈ విధానం వల్ల పెట్టుబడిదారులకు అనేక రేట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించవలసిన బాధ్యత నుండి యజమానియాలు చట్టబద్ధంగా తప్పించుకునేందుకు పలు మార్గాలను సృష్టించారు. కనీస వేతనాలు కు బదులుగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం అమలు చేయనున్నట్లు లేబర్ కోడ్లలో పేర్కొన్నారు. వెంటనే ఈ లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను యధావధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి దేవేందర్, ఎస్కేయం కన్వీనర్. బండపల్లి వెంకటేశ్వర్లు, గుణిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, మేక వీరన్న, బూరుగుల మోష, పిడిఎసుయు మధు, పిఓడబ్ల్యు కవిత, అంగన్వాడి సులోచన, ఆశ సరిత, బిటిసి కోటేశ్వరరావు ఎండి జబ్బర్, మున్సిపల్ శ్రీనివాస్, మధు, హమాలి కోడి లింగయ్య, బత్తుల వెంకన్న, వెంకటనారాయణ, చెక్కల సోమయ్య తది తరులు పాల్గొన్నారు.




## సార్వత్రిక సమ్మెతో కేంద్రప్రభుత్వం సంఘటితంగా పోరాటం చేయాలి

**గార్ల,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**




సార్వత్రిక సమ్మెతో కేంద్రప్రభుత్వం తీరుపై సంఘటితంగా పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండలకేంద్రంలోని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సోమయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అక్రమంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేసి 44కార్మిక చట్టాలను అమలు చేయాలని, నూతన విత్తన చట్టాన్ని, నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, విబిజి రామ్‌జి ఉపాధిహామి పథకాన్ని రద్దు చేసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్, రమేష్‌లు మోడీ ప్రభుత్వ విదానాలను ఎండగట్టారు. ఈ సమ్మెలో అప్పిరెడ్డి, వీరస్వామి, వెంకన్న, సక్రు, విశ్వ, రాజారావు, వెంకటేశ్వర్లు, నాగమని, ఈశ్వర్ లింగం, గోవింద్, ఎల్లయ్య, బాబు, సత్యం, రమ, మౌనిక, నీలాదేవి, పద్మ, వసంత, విక్టోరియా, కృష్ణకుమారి, ఆశా వర్కర్‌లు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బలహీన వర్గాల గొంతు శోభరాణి

### - కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**



బడుగు బలహీన వర్గాల ప్రజలగొంతు డా.కందాల శోభారాణి అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అన్నారు తెలుగు అధ్యాపకులు డా.కందాల శోభారాణి మూడో యాది సభ తాటిపాముల రమేష్ అధ్యక్షతన కేయు సెకండ్ గేట్ జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం హాజరై మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలపరిష్కారం కోసం ఒకగొంతుగా పనిచేసినటువంటి శోభారాణి లేకపోవటం అట్టడుగు ప్రజలకు తీరని లోటు అన్నారు. కేయూ పాలక మండలి సభ్యులు తెలుగు అధ్యాపకులు డా. చిర్ర రాజు మాట్లాడుతూ తెలుగు సాహిత్యం కోసం తానుచేసిన కృషి ఎనలేనిది భవిష్యత్తులో తన సాహిత్యంను కవితలను కేయూ తెలుగు శాఖ ముద్రిస్తుందన్నారు. డా.తిరునహరి శేషు మాట్లాడుతూ సమాజంలో పేదల హక్కులకోసం నిరంతరం తన గొంతుకను వినిపించిన శోభారాణి ప్రస్తుత దేశ,రాష్ట్ర, పరిస్థితులలో శోభారాణి లేని లోటు ఆవుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఆది రెడ్డి. డా. శ్రీధర్ లోద్ డా.హరికుమార్. డా.గడ్డం కృష్ణ. డా.సాదు రాజేష్. డా.మామిడాల. లింగయ్య.డా. బ్రహ్మం, డా.రాంబాబు, డా.రమేష్ నాయక్, ఎల్బీ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీప్రసాద్, డా.అరూరి రంజిత్, డా.నరేందర్ నాయక్, శి.రాజేందర్ రెడ్డి, భరత్ వెంగల్ రెడ్డి, సిద్ధూజు, రాంబ్రంభం, ఓం బ్రహ్మం, తాటిపాముల కౌశిక్, కందాల రమాదేవి. శ్రీనివాస్, సమత, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## భద్రమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన మాజీ సొసైటి చైర్మన్

**బయ్యారం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ్రెడ్డి సోమిరెడ్డి మాతృమూర్తి భద్రమ్మ వయోభారంతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తిరులమ చంద్రారెడ్డిలు భద్రమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎస్.కె జానీ, నాయకులు పగడాల శ్రీనివాస్, నాశపోయిన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

**బయ్యారం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇండస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్మాత్మిక సాంస్కృతిక సమ్మేళనం ఆహ్వాన కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సమ్మేళనం 15ఫిబ్రవరి సాయంత్రం 5.30గంటల నుండి సోమవారం తెల్లవారుజామున 5గంటల వరకు హయగ్రీవాచారి గ్రౌండ్స్ హన్మకొండలో నిర్వహించడం జరుగుతుంది. అజ్మీర కల్పనాసునీల్ నాయక్, నీలారపు సంపత్‌యాదవ్, రచ్చ చంద్రమౌళి, హరీష్‌యాదవ్, సందీప్‌యాదవ్, చందు, మహేష్, వార్డు సభ్యుడు భూక్య నరేష్, తార, బావ్‌సింగ్, శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**బయ్యారం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**

బయ్యారం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్రెడ్డి సోమిరెడ్డి మాతృమూర్తి భద్రమ్మ(90) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. భద్రమ్మ భౌతికకాయాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, భద్రయ్య, బాబురావు, జనార్ధన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పూలే విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్..

*మహాదేవపూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత గురువారం మహాదేవపూర్ లో డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కొంతమంది దండగులు కాళ్లతో తన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. 2022 సంవత్సరంలో తెల్లాపూర్ గ్రామస్తులు అందరూ కలిసి మునిసిపల్ పాలకవర్గం సహకారంతో మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ప్రతిష్టించాలని గ్రామస్తులందరూ సమిష్టిగా నిర్ణయం తీసుకున్నారన్నారు.



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొంతమంది ఎన్నికల్లో లబ్ది పొందడానికి స్థానికేతరులతో కలిసి ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా విచారణ జరిపి మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని అవమానించి ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడంతో పాటు బీసీ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో "చలో తెల్లాపూర్"అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తాము. అలాగే మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీములు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి..ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు పూర్తిగా నిషేధం. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు చేయరాదు..నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించబడతారన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించాలంటే సంబంధిత అధికారుల అనుమతి మరియు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే నిర్వహించాలన్నారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఫలితాలను పరస్పర గౌరవంతో



## గుండెపోటు తో వరంగల్ I డిపో డ్రైవర్ ఎల్ ఆర్ దాస్ మృతి

### సంతాపం తెలిపిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

*ఫిబ్రవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బుధవారం రాత్రి గుండెపోటుతో వరంగల్ 1 డిపో కి చెందిన డ్రైవర్ లౌడియ రాందాస్ నాయక్ చనిపోయాడు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తన విధులకు ఏరోజు గైర్ హాజర్ కాకుండా సక్రమంగా తన విధులు చేసేవాడని తన సర్వీసు మొత్తం




లో ఎటువంటి యాక్సిడెంట్లు చేయకుండా అనేక సార్లు ఆర్టీసీ అధికారుల నుండి ప్రమాద రహిత డ్రైవర్ గా ప్రశంసా పత్రాలను పొందాడని, ప్రయాణికులందరితో మర్యాదగా ప్రవర్తించి ప్రయాణికుల మన్ననలను పొందేవాడని, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎల్ ఆర్ దాస్ సేవలను కొనియాడుతూ అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, రాష్ట్ర నాయకులు బట్టు స్వామి, తోట శ్రీనివాస్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్, ధరవ శ్రీనివాస్, భగవత్ పంతులు తదితరులు ఎల్ ఆర్ దాస్ భౌతికయంపై పుష్పగుచ్ఛ ఉంచి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారిని ఓదార్చారు. ఎల్ ఆర్ దాస్ మరణం ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కి తీరని లోటు అని, వరంగల్ 1 డిపో కి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ చైర్మన్ గా ఎల్ ఆర్ దాస్ సేవలు మరువలేవని అన్నారు.

## సైకిల్‌పై 20 కిలోమీటర్లు హెడ్ కానిస్టేబుల్ జి.జయరాజు

*కాజీపేట్ ఫిబ్రవరి12(ప్రభాత వార్త)*


గత నాలుగు సంవత్సరాల క్రితం రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ పైన ట్రైసిటీ వరంగల్ రైడర్స్ తో ఏర్పడిన పరిచయం వల్ల ఇప్పటివరకు 20,000 కిలోమీటర్లు సైకిల్ తొక్కడం విజయవంతంగా పూర్తి చేశారు. తన పెద్ద కుమారుడు సైకిల్ కొనిచ్చి రోజు, తొకూడాడి ఫిట్నెస్ గా ఉంటావు అని చెప్పి ఇచ్చిన సైకిల్ను మెల్లమెల్లగా అలవాటు చేసుకుని. ట్రై సిటి వరంగల్ సైకిల్ అసోసియేషన్ సభ్యునిగా చేరి. పలు సామాజిక కార్యక్రమంలో పాల్గొని. పలు సంస్థలు నిర్వహించిన పోటీలలో పథకాలు సాధించి. నా ఆరోగ్యాన్ని మెరుగువరుచుకుంటూ. ప్రజలను చైతన్య పరుస్తూ. ముందుకు సాగుతు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి.జయరాజు సాధారణ వ్యక్తిలా ఓ సైకిల్ తీసుకుని హెల్మెట్ పెట్టుకుని తన విధులకు బయలుదేరి 10 కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ వెళ్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన మరెవరో కాదు హెడ్ కానిస్టేబుల్ జి.జయరాజు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఆయన చేసిన ఈ వినూత్న కార్యక్రమం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



## సిపిఎం నేత మనోహర్ 5 దవ.వర్ధంతి సభను జయప్రదం చేయండి

*పరకాల ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)*

పరకాల ప్రాంతంలో పీడిత తాడిత బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించి తన జీవితాంతం కమ్యూనిస్టు పార్టీని వదలక కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడిన రౌతు మనోహర్ ఐదవ వర్ధంతి శుక్రవారం పరకాల పట్టణంలోని మనోహర్ స్తూపం వద్ద జరగనున్నద అని సిపిఎం సీనియర్ నాయకులు బోట్ల చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. 40 సంవత్సరాల కు పైగా పరకాల ప్రాంతంలో దున్నే వానిదే భూమి కావాలని పాలేరులా జీతాలు పెరగాలని హమాలి కార్మికుల సమస్య పరిష్కారం కోసం




వృద్ధాప్యం సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాడిన మహా మనిషి అని బొట్ల చక్రపాణి ప్రకటనలో తెలిపారు కావున వామపక్షవాదులు అభిమానులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.

# తొర్రూరు వార్త

## నేటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

*నెల్లికుదురు, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త*

నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నెల్లికుదురు మండల కేంద్రంలో వామపక్షా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు. ఏఐటీయూసీ. ఐఎఫ్టియు టియుసిఐ బి ఆర్ టి యు సి నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ ఈసంపల్లి సైదులు వరిపల్లి వెంకన్న బైస స్వామి ఊడుగుల లింగన్న యసం రమేష్ జక్కుల యాకన్న ఈరుగు అనిల్ విజయ వెంకటలక్ష్మి మ్మ వీరలక్ష్మి మ్మ చిర్ర వెంకన్న హనుమంతు బొల్లం ఎల్లయ్య కారం రవి దస్తగిరి ఆదిలక్ష్మి మ్మ మహేశ్వరిఎస్ఎఫ్ఐ పిడిఎస్యు విద్యార్థులు పాల్గొన్నారు

## లేబర్ కోడులను రద్దు చేయాలి :

### సీఐటీయూ,కార్మిక సంఘాలు

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*

కార్మిక, కర్షక వ్యతిరేక లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సీఐటీయూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె పురస్కరించుకుని ఇనుగుర్తి మండల అంగన్వాడి, ఆశా, గ్రామపంచాయతీ, హమాలీ, ఐకెపి, వీవోలు, మధ్యాహ్న




భోజన కార్మికులు స్థానిక చిన్న బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ.. కార్మికులు ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కార్మికుల హక్కులను హరించే 4లేబర్ కోడులను తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించకుండా మరోవైపు మరోవైపు పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచి శ్రమదోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోకే సునీత, ఆర్.లలిత, జి.సంగీత, డి.జ్యోతి, డి.మమత, బీ.భారతి, ఎడ్ల స్వరూప, పూజారి పద్మ, గూగులోతు రాధ, వనం సుజాత, ఇస్లావత్ లలిత, సపవట్ బుజ్జి, అరుణ, మద్దికుంట్ల సురేష్, దేశబైన రాజు, పెంతల బుచ్చయ్య, అల్లపు రాములు, నునావత్ వెంకన్న, కందాల యాకయ్య, రావెళ్ల సోమన్న, బోళ్ళ సోమయ్య, గుజ్జునూరి ప్రసాద్, పప్పుల ఉమ, బూర యాకలక్ష్మి మ్మ, నాగన్న, చిట్టెబోయిన యాకన్న, కాంచనపల్లి వెంకన్న, జల్లె కుమార్, లక్ష్మి మ్మ, నవీన్, చంద్రు, విజయ, జ్యోతి, రమేష్ మందుల జ్యోతి, కళ్యాణి, మహేశ్వరి, సునీత పాల్గొన్నారు.

## పుర ఫలితాలకు భారీ బందోబస్తు

**పరకాల ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)**

పురపాలక ఎన్నికల ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పరకాల సీఐ క్రాంతికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా శుక్ర వారం ఉదయం గణపతి డిగ్రీ కళాశాల వద్ద పురపాలక సంఘ ఎన్నికల ఫలితాల నేపధ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరింపజేసినట్లు చెప్పారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపు జనం గుమిగూడి ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఫలితాలు వెలువడిన తర్వాత ఎటువంటి ర్యాలీ, ఊరేగింపులు చేపట్టాలన్న పోలీసులు అనుమతి తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు గెలుపును, ఓటమికి ఒకేవిధంగా తీసుకుని సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద లేదా ఇతర ప్రాంతాల్లో ఒకరిపై ఒకరు రాజకీ కక్షసాధింపు చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## మారం ప్రసాద్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జంగా.రాఘవరెడ్డి

**కాజిపేట్ ఫిబ్రవరి12(ప్రభాత వార్త)**

కాజీపేట్ బట్టుపల్లి లోజంగా.యువసేన, అధ్యక్షులు,జంగా. వీరాభిమాని,మారం ప్రసాద్ ఇటీవలే మరణించగా అంతిమ యాత్రలో పాల్గొని,ఆయన పాడేను మోసి ప్రేమను చాటుకున్న జంగా.రాఘవరెడ్డి. స్థానికంగా నిర్వహించిన మారం ప్రసాద్ దశదిన కార్యక్రమానికి ప్రముఖ



నాయకులు,జంగా. రాఘవ రెడ్డి హాజరై,నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,కుటుంబ సభ్యులకు ధైర్యం, ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర ఓబిసిఎల్ ప్రధాన కార్యదర్శి తొట్ల. రాజు యాదవ్, 44 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,రాజారపు.స్వామి గంగుల శ్రీనివాస్, జక్కుల.సదానందం, ఎల్లవుల.రాజు ,దయాకర్,కిరణ్, యుగంధర్,కైత.శ్రీనివాస్, గోపాల్ రెడ్డి,చీమల.రాజ్ కుమార్, సునీల్, సుమన్,జిట్ట,చంటి, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు శాయంపేట జీపీ కార్మికుల మద్దతు.

**శాయంపేట,ఫిబ్రవరి 12,(ప్రభాత వార్త)**

శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జీపీ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గురువారం తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి, బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య, బహుజన సంఘం జిల్లా అధ్యక్షుడు మరపెల్లి క్రాంతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ అక్కినేపల్లి యాకయ్య, కొత్తపెల్లి రాజన్న, రాజు, విమల, లక్ష్మి ృ, పుష్ప,



## బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

**గంగారం ఫిబ్రవరి 12,ప్రభాతవార్త**



బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయలైన సంఘటన గంగారం మండలం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన దుగ్గరాపు బూపాల్ తన స్వంత పనిమీద మండల కేంద్రానికి వెళ్లి వస్తుండగా గంగారం మడగూడ మార్గం మధ్యలో బైక్ అదుపు తప్పి క్రింద పడడం తో బూపాల్ కి తీవ్రగాయలు అయ్యాయి స్థానికులు 108 లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు

## ఆత్మకూరులో ఉచిత సోలార్ విద్యుత్ పంపిణీ ప్రారంభం

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 12**

నిరుపేదలకు ఉచితంగా ఇంటింటికి సోలార్ విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరి



మహేశ్వరి రాజు తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండతో ఆత్మకూరు మండలంలో 2000 గృహాలకు సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.మొదటి విడతగా 260 గృహాలను ఎంపిక చేసి, లబ్ధిదారులకు సోలార్ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేయడంతో లబ్ధిదారులకు అదనపు ఆదాయం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, వార్డు సభ్యుడు బయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు. ఎంపీడీవో ఫణి చంద్ర

**శాయంపేట,ఫిబ్రవరి 12,(ప్రభాతవార్త)**

బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. బాలికల పుట్టిన తేదీలు మార్పులు చేసి వివాహాలు జరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు.గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త తోట శిరీష, సి ఎస్ ఎం చామంతి, జ్ఞానేశ్వరి,గాయత్రి,జమున జగన్ తదితరులు పాల్గొన్నారు.






## గూడూరులో కార్మికుల ర్యాలీ

**గూడూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గూడూరులో గురువారం వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ శాఖల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. తొలుత అంగడి సెంటర్ వద్ద కార్మికులతో సమావేశం నిర్వహించిన తర్వాత అక్కడి నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ




వ్యతిరేక నినాదాలు చేశారు. మోదీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడం అన్యాయం అన్నారు. ఉపాధి హామీ కార్యక్రమాన్ని తొలగించే కుట్ర చేస్తున్నారన్నారు. వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు, సిఐటియు ఆధ్వర్యంలో వివిధ సంఘాల కార్మికులు, ఉద్యోగులు పాల్గొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పురుషోత్తం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు బందారి ఐలయ్య , గజ్జి లింగన్న, కొట్టం అప్పయ్య, కాడబోయిన నర్సయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, ఈసంరామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, సిపిఎం పార్టీ నుండి నక్క సైదులు, చారి, వెంకన్న, అంగన్వాడి కార్మికులు జక్కుల మంగమ్మ, పెనుక భారతి ,ఆశ వర్కర్లు తిరుగుమల్ల రేణుక ,దారం స్వరూప, వివోఎలు దారం శ్రీలత, సుమలత, జిపి వర్కర్స్ సంఘం నుండి బత్తుల వెంకన్న, కాసిం, సిపిఎంఎల్ మాస్ లైన్ నుండి పెద్ద కాసు కొమరుమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలోనే పాలిసెట్-2026 ప్రవేశ పరీక్ష కేంద్రం ఏర్పాటు....

**కేసముద్రం, ఫిబ్రవరి 12: (ప్రభాతవార్త....**

ఈ సంవత్సరం మే 13న నిర్వహించబడనున్న పోలీసెట్-2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి పరీక్షా కేంద్రాన్ని తొలిసారిగా కేసముద్రం ప్రాంతంలో ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. కేసముద్రం (స్టేషన్)లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపారు.ప్రాంతీయ విద్యార్థుల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయడానికి దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో స్థానికంగా కేంద్రం ఏర్పాటు కావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.ఈ సందర్భంగా కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఈగ మల్లికార్జున మాట్లాడుతూ, ప్రవేశ పరీక్షకు హాజరు కానున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దూర ప్రాంతాలకు ప్రయాణించి ఇబ్బందులు పడకుండా, సమయానికి పరీక్షా కేంద్రానికి హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ప్రాంతంలోనే పరీక్షా కేంద్రం ఏర్పాటు కావడం వల్ల విద్యార్థులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు మరింత సౌకర్యవంతంగా పరీక్ష రాసే అవకాశం లభించనుంది.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి...

**కేసముద్రం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త....**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) అగ్రికల్చర్ మార్కెట్లో నిర్వహించబడుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరిమితులు విధించబడినవని కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. పూలే జంక్షన్ నుండి అమీనాపురం వైపు వెళ్లే లారీలు, డీసీఎం వాహనాలకు అగ్రికల్చర్ మార్కెట్ వైపు ప్రవేశం పూర్తిగా నిషేధించబడ్డావని అలాగేపూలే జంక్షన్ నుండి అమీనాపురం వైపు వెళ్లే బైక్లు, కార్లు విగిళి నగర్ అండర్ బ్రిడ్జ్ !! కట్టు కల్వతండా !! అంబేద్కర్ సెంటర్ మార్గం ద్వారా వెళ్లాలి అని ప్రజలు సహకరించి ట్రాఫిక్ నియమాలను పాటించగలరు. అని అన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వ్యథలు

**పెండింగ్ బకాయిలు, పెరిగిన ధరలతో నలిగిపోతున్న సిబ్బంది**

**పెండింగ్ బిల్లులు, ధరల తేడాతో కార్మికులు సతమతం**

**పలిమెల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారం అందించే మధ్యాహ్న భోజన పథకం గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, ఇప్పుడు వారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పెండింగ్ బకాయిలు ఒకవైపు, మార్కెట్‌లో పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరలు మరోవైపు కార్మికులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. పాఠశాల మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు కోడిగుడ్లు అందించాల్సి ఉంది. ప్రస్తుతం మార్కెట్ ధర ఒక గుడ్డుకు రూ.7 నుంచి రూ.8 వరకు ఉండగా, ప్రభుత్వం చెల్లించే రేటు గరిష్టంగా రూ.6 మాత్రమే. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒకరికి రూ.6.78, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10.17 మాత్రమే అందుతున్నాయి. ఈ మొత్తం కంటే ఖర్చు ఎక్కువ అవుతూ, కొన్ని చోట్ల అప్పులు చేసి, మరికొన్ని చోట్ల వ్యక్తిగత నష్టాలతో పిల్లలకు



భోజనం పెడుతున్నారు. **ధరలు పెరుగుతున్నా చెల్లింపులు పాత రేట్లే**

ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కానీ మాకు ఇచ్చే బిల్లులు, చెల్లింపులు పాత రేట్ల ప్రకారమే. అవి కూడా సరైన సమయంలో అందవు. ఈ తేడాన్ని మేం ఎలా భరిస్తాం?" అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం సరఫరా చేయకపోతే ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు, మెమోలు జారీ అవుతున్నాయి. పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడిలో పడ్డాయి. పై అధికారులకు వివరించినా పరిష్కారం కనిపించడం లేదు. వంట గ్యాస్, కూరగాయలు.. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పెండింగ్ బిల్లులు నెలల తరబడి రావడం లేదు. వంట గ్యాస్, కూరగాయలు, నూనె, పప్పు వంటి పదార్థాల ధరలు పెరిగినా, ఆలస్య చెల్లింపుల వల్ల కుటుంబాలను పోషించడం కష్టమవుతోంది.

మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు కార్మికులకు జీవనోపాధి కల్పించాలి. కానీ ప్రస్తుతం కార్మికులే నష్టపోతున్నారు.

**కార్మికుల డిమాండ్లు..**

పెండింగ్ బకాయిలు విడుదల, రేట్లు పెంచాలిప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి, మార్కెట్ ధరలకు అనుగుణంగా గుడ్లు, ఇతర సరుకుల రేట్లు పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే పథకం అమలులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**దేశవ్యాప్త సమ్మెకు మధ్యాహ్న భోజన కార్మికుల బంద్‌కు మద్దతు**

**విద్యార్థులు ఇంటి వద్ద నుంచే భోజనం**

బంద్ ప్రభావంతో పాఠశాలల్లో భోజన పంపిణీ నిలిచిపోయింది. దేశవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన బంద్‌కు పలు సంఘాలు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపారు. కార్మికులు కూడా బందుకు మద్దతు ప్రకటించారు.బంద్ ప్రభావంతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిలిచిపోయింది. విద్యార్థులు ఇంటి వద్ద నుంచే భోజనం చేసి పాఠశాలలకు హాజరయ్యారు. కొన్ని పాఠశాలల్లో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు కానీ, ఎక్కువ చోట్ల పంపిణీ జరగలేదు.

## కోటగుళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గణపురం మండలంలోని ప్రసిద్ధ



కోటగుళ్లను నేడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు (బందోబస్తు) పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

**3 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహణ**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షి ంచేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు.ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**-జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్**

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**



నేడు జరుగబోయే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ తెలిపారు. గురువారం ఎస్పి మాట్లాడుతూ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, తొర్రూరు, మరిపెడ మున్సిపాలిటి కేంద్రాల్లో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 163బిఎన్ఎస్ అమలు చేస్తున్నామని ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ సెక్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ధర్నాలు, రాస్తారోకో, ఊరేగింపులు, సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేదించబడినవని తెలిపారు. నిబందనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపుకు హాజరయ్యే వారు నిషేదిత వస్తువులను కేంద్రంలోకి తీసుకరావొద్దని, తనికీలు నిర్వహించే సిబ్బందికి సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీచేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికే లెక్కింపు కేంద్రంలోకి ప్రవేశం కల్పించబడుతుందని ఎస్పి తెలిపారు. జిల్లా ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ నాయకులు శాంతిభద్రతలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వెన్నం రాఘవేంద్రరెడ్డికి మంత్రి సీతక్క నివాళులు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**



మండలంలోని రెడ్యాల గ్రామంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, బిగ్‌టీవీ న్యూస్ చానల్ చైర్మన్ వెన్నం విజయ్‌కాంత్‌రెడ్డిల తండ్రి రాఘవేంద్ర రెడ్డి మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క రాఘవేంద్రరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



నేడు నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో ఓట్లు లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లులెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బాలెట్ పేపర్ల వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు.లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎలాంటి.పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ సమావేశంలో ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ౖ, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బయ్యారంలో శంకర్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 12.**



బయ్యారం మండల కేంద్రంలో నేడు బయ్యారం గ్రామపంచాయతీలో తినేత్రి ఫౌండషన్,శంకర ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ గుగులోత్ శాంతి తెలిపారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారు అలాగే క్యాన్సర్ వ్యాధి బాధితులకు ఉచిత పరీక్షలు నిర్వహించబడునన్నారు.ఈ సందర్బంగా బయ్యారం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే డాక్టర్లు వస్తున్నందున ప్రజలు ఈ ఉచిత మెగా క్యాంప్ ని ఉపయోగించుకొగలని సర్పంచ్ ప్రజలను కోరారు.

# కార్మికసంఘాల ఆధ్వర్యంలో సమ్మె

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

సిఐటియు, ఎఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గురువారం సిఐటియు రైతుసంఘం వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నుండి పురవీధుల గుండా గెస్ట్‌హౌస్ వరకు పెద్దఎత్తున కార్మికుల తోటిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ రాజు, రైతుసంఘం మండలఅధ్యక్షులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన నాలుగులేబర్ కోర్టులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణచట్టం, వీబీ రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లుచట్టం, ఎల్ఐసిలో వందశాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను




ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజారైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిఐటియు ఎఐకేఎస్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేష్, బైరవణ బలరాములు రావుల రవీందర్ రెడ్డి తాడెం రాములు పర్వతం నరసింహులు రైతుసంఘం సిఐటియు నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రిని వైభవంగా జరుపుకుందాం

## - సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్

**కొడకండ్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

ఈనెల 15 తేదీన కొడకండ్ల గ్రామంలోని పురాతన శివాలయంలో శివరాత్రి సందర్భంగా ఉత్సవాలను వైభవోపేతంగా జరుపుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆలయం ముందు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నిధులతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



ఏర్పాటు చేసిన రేకులషెడ్ ను పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ, ప్రజల భాగస్వామ్యంతో మహాశివరాత్రి ఉత్సవాలను పెద్దఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికోసం దాతలు, భక్తుల ధనరూపేణ, వస్తు రూపేణ, సేవ రూపేణగానీ సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. నూతన పాలకమండలి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాలకవర్గ సభ్యులు సన్మానంచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అర్చకస్వాములు వేదఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్న, కార్యదర్శి మహేష్ కుమార్, ఆలయ వంశపారంపర్య అర్చకులు నాగ దక్షిణమూర్తి, మోర్యశర్మ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికుల సింహగర్జన

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు విశాల స్పందన లభించింది. రఘునాథపల్లి మండల కేంద్రంలో సిఐటియు జిల్లా ఉపధ్యక్షులు పొదల నాగరాజు అధ్యక్షతన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని భారీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజులు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దుచేయాలని, పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని సమ్మెలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, రజక




వృత్తిదారుల సంఘం జిల్లాఅధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లవ కుమార్, సిఐటియు జిల్లాకమిటీ మెంబర్ బైరగోని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**జనగామ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని పసరమడ్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలుర స్వయంపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన విద్యార్థులు వివిధ విషయాల్లో సమగ్రంగా సన్నద్ధమై ఆత్మవిశ్వాసంతో బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. తమలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను, బాధ్యతాభావాన్ని ఈ వేదికపై ప్రతిబింబింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడిగా జి. దేవేందర్, డీటీడీఓగా అంజి, ఏటీడీఓగా కిరణ్ బాధ్యతలను స్వీకరించి సమర్థవంతంగా నిర్వర్తించారు. అలాగే వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ స్పష్టమైన బోధనతో, చక్కటి



నిర్వహణతో తమ ప్రతిభను చాటిచెప్పారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.లచ్చిరామ్ అధ్యక్షత వహించి విద్యార్థులను అభినందించారు. ఆత్మీయులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు పి.రత్నసింగ్, బి.వాసు, ఉపాధ్యాయులు ఎల్.రాములు, బి.స్వరూప, డి.కవిత విద్యార్థుల బోధనను సమీక్షించి జడ్జీలుగా వ్యవహరించారు. వారు విద్యార్థుల ఆత్మ విశ్వాసాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఉపేందర్, సారయ్య, పరమేశ్వర్, రవి, భిక్కు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## కార్మికసంఘాల సమ్మె ర్యాలీ




**తరిగొప్పుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ కార్మిక సంఘం, హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమ్మెర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాయుడు నారోజు రామచంద్రం, మండల అధ్యక్షుడు జాగిరు రాజకొమురయ్య మాట్లాడుతూ వెంటనే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం, విబి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు చట్టం, ఎల్ఐసిలో వందశాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిపి కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగపూరి సతీష్, రమేష్, వేల్పుల యాదగిరి, అక్తర్, సాంబారి కృష్ణ, ప్రసాద్, రామ్ నారాయణ, పాండ్యాల అంజయ్య, మంచినీళ్ళ యాదగిరి, స్వప్న, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తెలగారంలో విద్యుత్ ప్రజాబాట

**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెలగారం గ్రామంలో తల్లాడ ఏటిఈ ఎన్. సతీష్ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏఈ రాయల ప్రసాద్, తెలగారం గ్రామ సర్పంచ్ కాళోజి, గ్రామ ప్రజలు, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖ వ్యాపారవేత్తలు

**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

మేడారం జాతర సందర్భంగా తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మేడారం సమ్మక్క సారలమ్మలను తల్లాడ, వైరా, ఖమ్మం పట్టణాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి వెంకటేశ్వరరావు, పెనుగొండ రామారావు, బండారు శ్రీనివాసరావు, దొబ్బల శ్రీను పాల్గొన్నారు.

## వెంగన్నపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ పెద్దలు అనుమోలు బుద్ధి సాగర్, మండేపూడి సూరయ్య, తొండపు ఆంజనేయులు, దీవెల రామకృష్ణ, తొండపు అప్పారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనస్ పశువులకు వైద్య చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు టి. వెంకటేశ్వర్లు, వి. దాసు, ఆర్. లక్ష్మణరావు, జి. రమేష్, డి. వెంకటేశ్వర్లు, డి.తిరుపతిరావు, వి. సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది టి. నాగరాజు, ఏడుకొండలు, గోపాలమిత్ర సూపర్‌వైజర్‌శివకృష్ణ పాల్గొన్నారు.

## అద్దంకి సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఓ దిన పత్రిక విలేకరి అద్దంకి సురేష్ కుటుంబాన్ని టియూడబ్ల్యూ (ఐజేయూ) మండల కమిటి అండగా నిలిచింది. గురువారం దశదిన కర్మ సందర్భంగా రూ. 20 వేలను సురేష్ సతీమణికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ ఇద్దరు కుమారులకు యూనివర్శల్ పాఠశాలలో కరస్పాండెంట్ అయిన జర్నలీస్టు టికె. ప్రసన్నన్ ఉచితంగా బోధిస్తారని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు టికె. ప్రసన్నన్, అధ్యక్ష కార్యదర్శులు ఎండి. బహదూర్, డి. సీతారాములు, దాసరి శ్రీనివాసరావు, గొడ్ల బాబూరావు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, వేము విజయ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు (లాజరు), నారపోగు ప్రసాద్, గొల్లమందల ప్రేమ్‌కుమార్, గొడ్ల నరసింహారావు, కాంపాటి రవి, బోనాసి శ్రీనివాసరావు, రేగళ్ళ శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.


## క్యాంపు రాజకీయాలకు పార్టీల శ్రీకారం

(పరకాల ప్రభాత వార్త )

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం జరగనుండటంతో క్యాంపు రాజకీయాలకు పార్టీలు శ్రీకారం చుట్టాయి. శుక్రవారం లెక్కింపు ప్రక్రియ ముగిసి గెలిచిన అభ్యర్థులను ఇతరప్రాంతాలకు తీసుకువెళ్ళేందుకు సమాయత్తమై రావాలని రాజకీయ పార్టీల నేతలు సిద్ధమయ్యారు. 1, 2 సీట్లు తేడా వచ్చిన ప్రత్యర్థిపార్టీలు తమ అభ్యర్థులను ప్రలోభపెట్టడమో, కిడ్నాప్ చేయడమో జరుగుతుందని భావించిన రాజకీయపార్టీల నేతలు ముందుగానే జాగ్రత్త పడుతున్నారు. అభ్యర్థితోపాటు వారికి కాపలాగా మరో ఇరువురిని కూడా రహస్యప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం అవుతున్నారు. పమున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎన్నిక ప్రక్రియ వరకు కౌన్సిలర్ అభ్యర్థులను కాపాడుకోవాల్సిన అవసరం రాజకీయపార్టీలకు ఉంది. పట్టణంలో ఉంటే ప్రలోభాలకులోనైకానీ, కిడ్నాప్‌లాంటి సంఘటనలు జరిగే అవకాశం ఉండటంతో ముందుజాగ్రత్తగా కౌన్సిలర్ అభ్యర్థులను రహస్య ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం అవుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పి,నాయకులు,

కాజీపేట్ ఫిబ్రవరి12(ప్రభాత వార్త)



వినాయక కన్వెన్షన్ హాల్ లో 62వ డివిజన్ సోమిడికి,చెందిన,తిప్పారపు,సుధారాణి,మల్లేశం మాదిగ ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి, సీనియర్ నాయకుడి, ఏకైక పుత్రిక, డాక్టర్,మధుశ్రీ, అరవింద్ ల వివాహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పి, నాయకులు, హాజరై నూతన వధూవరులను అక్షి ంతలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తిప్పారపు.మేఘన,మధుసుదన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను హరిస్తున్న బిజెపి



## వీబీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.

హసన్ పర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త.

భారతదేశ కార్మిక చట్టాలను హరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం మండల కేంద్రంలోసీఐటీయూ, ఏఐఏ డబ్ల్యూ యు ఆధ్వర్యంలో నిరసన ,ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఏ ఐ ఏ డబ్ల్యూ యు జిల్లాప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, సి ఐ టి యు మండల కన్వీనర్ పుల్ల అశోక్ లు పాల్గొని మాట్లాడారు.కార్మిక ,కర్షక హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తోందని దుయ్యబట్టారు. వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే విత్తన బిల్లు, విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని, జి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు.కార్మికుల హక్కులను నియంత్రించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం రూపొందించిందనీ లేబర్ కోడ్‌లను పార్లమెంటులో ఆమోదించినప్పటి నుండి దేశ కార్మికులు ఐదు భారీ సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారు వాడు తెలిపారు తెలిపారు. అన్ని వ్యూహాత్మక ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా సేవలను ప్రైవేటీకరించడం, దేశీయ, విదేశీ బడా కార్పొరేట్‌లకు విక్రయించే ఎజెండాను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తోందని. తద్వారా స్వదేశీ పారిశ్రామిక వృద్ధి, స్వావలంబన, ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు

ఈ కార్యక్రమంలో ఏఐఏ డబ్ల్యూ యు జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత ,మంద సుచందర్ సిఐటియు మండల కమిటీ సభ్యులుఉడుత శ్రీవాణి, మాలోతు లలిత బొమ్మగానివనజ ఆనందం ప్రమీల రాజేశ్వరి

## వయోవృద్ధులు సమిష్టిగా కుటుంబ సమస్యలు పరిష్కరించుకోవాలి

హసన్ పర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త.




వయోవృద్ధులు అందరూ తమ కుటుంబంలో ఏర్పడే సమస్యలను స్థానికంగా ఐకమత్యంతో పరిష్కరించుకోవాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు, రిటైర్డ్ డి. ఎస్. పి. దామెర నర్సయ్య సూచించారు. గురువారం పెగడపెల్లి గ్రామంలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో గ్రామ వయోవృద్ధుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడాడు. కుటుంబంలో ఏర్పడే వివక్షతలను, కుటుంబంలో వృద్ధులకు ఎదురయ్యే సమస్యలను సామజిక సమస్యలను స్థానికంగా ఐకమత్యంతో పరిష్కరించుకోవాలని అన్నారు. వయోవృద్ధుల సంరక్షణకోసం కేంద్ర ప్రభుత్వం 2007 చట్టం చేసిందని, జిల్లాలో ప్రతి ఆర్. డి. ఓ పరిధిలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కమిటీలు ఏర్పాటు చేయబడినాయని అన్నారు. ఇంట్లో వృద్ధులే పెద్దవారుకాబట్టి, తమ అనుభవం, పరిజ్ఞానంతో కుటుంబం లో సమస్యలను పరిష్కరిస్తూ.. చిన్నారుల్లో సమాజం పట్ల పెద్దలపట్ల గౌరవం పెరిగేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో హెల్పేజ్ ఇండియా సంస్థ ప్రతినిధి శ్యామ్ కుమార్ వృద్ధులకు ఎదురయ్యే సమస్యలను వాటిని చట్టపరిధిలో ఎలా పరిష్కరించుకోవచ్చో వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్. బోగి సాంబయ్య, కుమారస్వామి 50మంది వృద్ధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడి జన్మదిన వేడుకలు

హసన్ పర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీసం సురేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎర్రగట్టు గుట్ట చౌరస్తాలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 42 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వీసం సురేందర్ రెడ్డి తో కేక్ కట్ చేయించి శాలువా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ ,మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్, ఆరేల్లి వెంకటస్వామి ,మాజీ సర్పంచి పుల్ల రవీందర్, యూత్ అధ్యక్షులు తాళ్ళ మధు కాంగ్రెస్ నాయకులు కనపర్తి రాజు ,గారిగ రాజు ,పోతరాజు ప్రభాకర్, మూల తిరుపతి, పెద్దమ్మ సురేష్, జన్ను అశోక్, ఇనుగల రాంరెడ్డి మట్టెడ భరత్ ,బిగుళ్ళ సురేష్, ఎం ఆర్ పి ఎస్ నాయకుల ఆరేపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో విద్యార్థులకు దుస్తువులు,నగదు పంపిణీ

.శాయంపేట, ఫిబ్రవరి 12,(ప్రభాతవార్త)

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్వర్గీయ చిట్టిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి సతీమణి చిట్టిరెడ్డి భాగ్యలక్ష్మి ,, కుమారుడు చరిత్ రెడ్డి, కుమార్తె సీమా రెడ్డి దుస్తువులను పంపిణీ చేశారు. అలాగే 2025 ఎస్ఎస్‌సీలో ఉత్తీర్ణులైన పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1500 చొప్పున నగదు అందజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏసీజీ జ్ఞానేశ్వరి, ఎంఈఓ బిక్షపతి, హైస్కూల్ హెచ్ఎం మాధవి, ప్రైమరీ హెచ్ఎం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, 8వ వార్డు మెంబర్ గడ్డమీద హారతి తో పాటు హైస్కూల్, ప్రైమరీ స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించికాంటెస్టెంట్,కార్పొరేటర్, సందెల.విజయ్ కుమార్

కాజీపేట్ ఫిబ్రవరి12(ప్రభాత వార్త)



పశ్చిమ నియోజకవర్గం కాజీపేట్ మండలం 47వ డివిజన్ డిజిల్ కాలనీ భవాని నగర్ కు చెందిన నదునూరి.హరిప్రసాద్ అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన 47వ డివిజన్ కాంటెస్టెంట్ కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల.శేఖర్,ప్రభాకర్,సుమన్ కాలనీ,పెద్దలు.ఎల్లయ్య,వెంకటయ్య,మల్లయ్య,సమ్మయ్య,వెంకటస్వామి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కట్కూరి.పృథ్వీ,ప్రణతిల వివాహ మహోత్సవం లో పాల్గొన్న, ఎమ్మెల్యే, కేఆర్.నాగరాజు



కాజీపేట్ ఫిబ్రవరి12(ప్రభాత వార్త)

మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో మిత్రులు, కాంగ్రెస్ నాయకులు కట్కూరి స్వామి,కుమారుడు కట్కూరి పృథ్వీ - ప్రణతి ల వివాహ మహోత్సవం లో పాల్గొన్న స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, కడియం.శ్రీహరి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్,అధికారి, కేఆర్.నాగరాజు జిల్లా యూత్అధ్యక్షుడు,కేఆర్.దిలీప్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కేఆర్.నాగరాజు మాట్లాడుతూ,కట్కూరి స్వామి నేను ఒక తల్లి కడుపున పుట్టకపోయినా అన్నదమ్ముల్లా ఎంతో సన్నిహితంగా ఉంటాము. వారి కుటుంబంలో జరుగుతున్న ఈ శుభకార్యానికి హాజరుకావడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ వివాహానికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.

హసన్ పర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని గురువారం ఎల్లాపూర్ బస్టాండ్ సమీపంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజని కుమార్, సిపిఐ రాష్ట్ర నాయకుడు మోతె లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు.నాలుగు లేబర్ కోడ్ చట్టాలను ప్రవేశపెట్టి నందున వీటి వల్ల దేశం లో ఉన్న కంపెనీలను యజమానులకు లాభం చేకూర్చి దేశ కార్మికులను చిన్న ఉద్యోగస్తులను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుంది. . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కలవచర్ల సుదర్శన్ , ఏఐటీయూసీ నాయకులు రేణుకుంట్ల దుర్గ ప్రసాద్, రేణుకుంట్ల రాజయ్య , సిపిఐ మాజీ సెక్రటరీ, వెలిశోజు రమణ చారి, వీరబోయిన తిరుపతి, బి ఆర్ ఎస్ యూత్ యూత్ అధ్యక్షుడు బొర్ర సురేష్, మంద క్రాంతి, ఎల్ పి సి కార్మిక అధ్యక్షుడు సీతంపేట తిరుపతి, కంపెనీ కార్మికులు ఎర్ర సురేందర్, రేణుకుంట్ల తిరుపతి, ఎర్ర బిక్షపతి, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.